ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



సోమవారం | 13-07- 2026 | సంపుటి: 17, సంచిక: 100, నిజామాబాద్, పేజీలు: 8, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


## షాబాద్ సైకో కిల్లర్ కోసం
## పోలీసుల వేట



హైదరాబాద్, జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)

రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ ఇంకా దొరకలేదు. అతని కోసం 12 బృందాలు ఏర్పాటు చేసి పోలీసులు గాలిస్తున్నారు. ఇప్పటివరకు రాజ్‌కుమార్ జాడ చిక్కలేదు. చేగూరు వద్ద తన కారును వదిలేసి తిమ్మాపూర్ రైల్వేట్రాక్ మీదకు రాజ్‌కుమార్ వెళ్లాడు. ఎదురుగా ఓ రైలు వస్తున్న సమయంలో ఆత్మహత్య చేసుకోవాలని చూశాడని ధైర్యం చాలక పోవడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడని పోలీసులు తెలిపారు. నిందితుడు రాజ్‌కుమార్ ఎక్కడికెళ్లాడన్నది సస్పెన్స్‌గా మారిందని పోలీసులు చెబుతున్నారు. చేగురు వద్ద అతని కారులో డీజిల్ అయిపోవడంతో అక్కడే వదిలేసి వెళ్లిపోయాడు. ఇప్పటికే తిమ్మాపూర్ రైల్వేస్టేషన్‌తో పాటు వివిధ రైల్వేస్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. బెంగళూరు హైవేతో పాటు శ్రీశైలం, ఇతర రాష్ట్రాల్లో కూడా అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడి దగ్గర సుమారుగా డజనుకుపైగా సిమ్ కార్డులు, మూడు ఫోన్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. అవేమీ రాజ్‌కుమార్ వాడట్లేదని పోలీసుల విచారణలో వెల్లడైంది.

## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం
# పూర్తి సహకారం

- -రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఐదు ఎకరాల విలువైన భూమి కేటాయింపు
- -కేంద్రీయ విద్యాలయం నాణ్యమైన, విద్యకు చిరునామా
- -నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్
- -జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో అందరి సమిష్టి కృషి ఫలించింది
- -తాత్కాలిక భవనంలో త్వరలోనే తరగతుల ప్రారంభానికి చర్యలు
- -చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించిన మంత్రి అడ్లూరి




జగిత్యాల ప్రతినిధి జూలై 12 (ప్రజాకలం)

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయం కోసం కేటాయించిన భూమి గతంలో రైతులకు చెందినదని, భూమి కేటాయింపులో కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో రాష్ట్ర ప్రభుత్వం వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిందన్నారు. ఈ భూమి కేటాయింపునకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, జగిత్యాల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంలో ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ధర్మపురి నియోజకవర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను కోరారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ 1983లో కేవలం 20 కేంద్రీయ విద్యాలయాలతో ప్రారంభమైన వ్యవస్థ ప్రస్తుతం దేశ, విదేశాలలో 1,289 కేంద్రీయ విద్యాలయాలకు విస్తరించిందన్నారు.

తరువాయి 2వ పేజీలో...



# ప్రజలకు నాణ్యమైన రహదారి

### మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
### రూ.76 కోట్లతో నార్కెట్‌పల్లి--బ్రహ్మణవెల్లంల రైల్వే ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన
### ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది
### : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
### నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో చారిత్రాత్మక అడుగు
### : ప్రభుత్వ విప్ వేముల వీరేశం

చిట్యాల, జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన రహదారి, మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం నార్కెట్‌పల్లి మండలం నుంచి బ్రహ్మణవెల్లంల గ్రామానికి వెళ్లే ప్రధాన మార్గంలో రూ.76 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన రహదారి మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూ స్తున్న ఈ ఫ్లైఓవర్ నిర్మాణంతో నార్కెట్‌పల్లి, బ్రహ్మణవెల్లంలతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగి, అత్యవసర సేవలు మరింత వేగవంతమవుతాయని పేర్కొన్నారు.

తరువాయి 2వ పేజీలో...




# రాబోయేది మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే

- - కాంగ్రెస్ గూటికి ఫత్తేపూర్, వేపూర్ సర్పంచులు
- - 1000 మంది వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక
- - కాంగ్రెస్ తోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం
- - ఎన్నికలో హామీ ఇచ్చాం , 25 లక్షల రైతు కుటుంబాలకు రైతు రుణమాఫీ చేశాం

: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి జూలై 12:

తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లిశ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి లి అన్నారు. మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో ఫత్తేపూర్, వేపూర్ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు మరియు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా జరగని అభివృద్ధి కేవలం ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి , ప్రస్తుతం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, తమతమ గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని భావించి హన్వాడ మండలంలోని వేపూర్ గ్రామ సర్పంచ్ నాయికోట చెన్నయ్య, మరియు వార్డు సభ్యులు,

తరువాయి 2వ పేజీలో...

# అమీన్పూర్‌లో అక్రమాల రాజ్యం..!



- -చెయిన్‌మెన్ల హవా.!...అక్రమాల జోరు..
- -అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎప్పుడు..?..
- -చెయిన్‌మెన్ల పర్యవేక్షణపై ప్రశ్నలు.!..
- -చర్యలు లేక ప్రజల్లో అనుమానాలు.!..
- -విచారణ చేపట్టాలంటూ స్థానికుల డిమాండ్..



పటాన్‌చేరు, జులై 12 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ విస్తరిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారని, నిబంధన లను బేఖాతరు చేస్తూ నిర్మాణాలు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నప్పటికీ,అక్రమ నిర్మాణాలు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యత కలిగిన చెయిన్‌మెన్ల పాత్రపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం,ఎక్కడైనా అక్రమ నిర్మాణం ప్రారంభమైతే అక్కడికి చెయిన్‌మెన్లు చేరుతున్నప్పటికీ,నిర్మాణాలను నిలిపివేయడం లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి చర్యలు కనిపించడం లేదని చెబుతున్నారు. దీంతో అక్రమ నిర్మాణాలు నిర్భయంగా కొనసాగడానికి క్షేత్రస్థాయి పర్యవేక్షణలో లోపాలున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు కనిపించక పోవడం మరిన్ని సందేహాలకు తావిస్తోంది. ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులకు కనిపించడం లేదా? కనిపిస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అధికారులు కళ్లుమూసుకుని చూస్తున్నారా? లేక పర్యవేక్షణ వ్యవస్థ పూర్తిగా విఫలమైందా?అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. స్థానికుల అభిప్రాయం ప్రకారం,ఒకటి రెండు కాదు, వరుసగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా వాటిపై సమయానికి చర్యలు తీసుకోకపోవడం వల్ల నిబంధనలు ఉల్లంఘించే వారికి మరింత ధైర్యం వస్తోందని అంటున్నారు. దీంతో ప్రభుత్వ నిబంధనల అమలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు జరుగుతోందనే అంశంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అమీన్పూర్ సర్కిల్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక విచారణ చేపట్టి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఎలా జరుగుతోంది, చెయిన్‌మెన్లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా,అధికారుల స్థాయిలో ఎక్కడైనా నిర్లక్ష్యం జరిగిందా అనే అంశాలను సమగ్రంగా విచారించాలని స్థానికులు కోరుతున్నారు. ఎవరైనా తమ విధులను ఉల్లంఘించినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు..

# నిలువు దోపిడీ చేస్తున్నా న్యూట్రిషన్ సెంటర్

- - వ్యాధులు నయం మేము చేస్తామంటూ బురిడీ...
- - రూ. 5వేలు వసూలు.. చైన్ సిస్టమ్ మోసాలు
- - తాడిచర్ల కేంద్రంగా రేండు జిల్లాలో సాగుతున్న దందా...
- - పట్టించుకోని అధికారులు.. లబోదిబోమంటున్న బాధితులు




**మల్హర్ , జూలై 12 ప్రజాకలం ప్రతినిధి..**

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో అమాయక ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటూ, లక్షల రూపాయలు గుంజుతున్న ఒక పెద్ద న్యూట్రిషన్ దందా వెలుగులోకి వచ్చింది. ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన కొందరు కేటుగాళ్లు తాడిచర్లలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఈ నకిలీ వ్యాపార సామ్రాజ్యాన్ని నడుపుతున్నారు.అన్ని రోగాలకూ ఒకటే మందు!బీపీ, షుగర్, కిడ్నీ వ్యాధులతో పాటు అన్ని రకాల దీర్ఘకాలిక రోగాలను పూర్తిగా నయం చేస్తామంటూ ఈ ముఠా రంగంలోకి దిగింది. న్యూట్రిషన్ పౌడర్ డబ్బాలను చూపిస్తూ ఒక్కొక్క రోగి నుండి రూ. 5,000 వరకు వసూలు చేస్తున్నారు. విచిత్రమేమిటంటే.. ఈ మందులతో పాటు రోగులు వాడుతున్న పాత బీపీ, షుగర్ టాబ్లెట్లను కూడా వాడాలని చెబుతున్నారు. ఆ టాబ్లెట్ల వల్ల రోగం అదుపులో ఉంటే.. అది తామిచ్చిన న్యూట్రిషన్ పౌడర్ల మహిమేనంటూ నమ్మబలుకుతూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.

**చైన్ లింక్.. మాయమాటలు**

ఈ వ్యాపారంలో చేరిన కస్టమర్లను ఏజెంట్లుగా మారుస్తూ చైన్ సిస్టమ్ దందాను నడుపుతున్నారు. ఒక రోగి మరో రోగిని చేరిస్తే కమిషన్ ఇస్తామని, పది మందిని చేరిస్తే భారీగా లాభాలు వస్తాయంటూ చల్లపల్లి మాటలతో నమ్మిస్తున్నారు. దీంతో అమాయక గ్రామీణ ప్రజలు డబ్బుల ఆశతో మరికొందరిని ఈ ఊబిలోకి లాగుతున్నారు. ఈ విధంగా రోజుకు రూ. 2 లక్షల నుండి రూ. 3 లక్షల వరకు ప్రజల నుండి దండుకుంటున్నట్లు తెలుస్తోంది.

**పక్క మండలాలకూ పాకిన నెట్వర్క్**

తాడిచర్లలో సక్సెస్ అయిన ఈ మోసపూరిత నెట్వర్క్, స్థానిక కస్టమర్ల అండతో పక్కనే ఉన్న ముత్తారం, ఖమ్మంపల్లి, మంథని, మల్లారం ప్రాంతాలకు కూడా విస్తరించింది. అక్కడ కూడా కొత్త బ్రాంచ్‌లను ఓపెన్ చేసి అక్రమార్జనే ధ్యేయంగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు**

గ్రామీణ ప్రాంతాల్లో ఇంత పెద్ద ఎత్తున మెడికల్ మాఫియా, చైన్ సిస్టమ్ మోసాలు సాగుతున్నా.. సంబంధిత అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రజల ప్రాణాలతో, సొమ్ముతో ఆడుకుంటున్న ఈ ముఠాపై డ్రగ్ కంట్రోల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి, తనిఖీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని తాడిచర్లలోని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# రాబోయేది మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే

మొదటి పేజీ తరువాయి...

మహబూబ్ నగర్ మండలం ఫత్తేపూర్ సర్పంచ్ పి అశోక్ యాదవ్, మరియు వార్డు సభ్యులు నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరడం సంతోషంగా ఉందన్నారు. వారే కాదు మాచన్ పల్లి,టంకర గ్రామాలనుండి సైతం బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెయ్యి మంది కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీతో గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర యేండ్లులో ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 200 యూనిట్ల అందిస్తున్నామని చెప్పారు. అంతేకాదు ఎన్నికల హామీ మేరకు 25 లక్షల రైతు కుటుంబాలను రుణ విముక్తి చేశామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేస్తున్నామని అలాగే ఎస్టీ ఎస్సీ సబ్ ప్లాన్ కింద గ్రామంలో సిసి రోడ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జిల్లా గొర్రెల కాపరులు సహకార సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జి.నర్సింహులు, వేపూర్ ఉప సర్పంచ్ రమేష్, , నాయకులు., మైత్రి యాదయ్య, టంకర కృష్ణయ్య యాదవ్, దాసరి రఘు హన్వాడ మండల సోషల్ మీడియా కన్వీనర్ బ్యాగరి అరేందర్, హన్వాడ మండల మండల బిసి సెల్ చైర్మన్ కర్రెల్ల తిరుపతయ్య, నాయినోని పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతయ్య , భాస్కర్, శ్రీనివాసులు, గోవింద్ యాదవ్, పుల్పొని పల్లి గ్రామ అధ్యక్షులు బోడ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ



దేవరకొండ జులై 13,(ప్రజా కలం ప్రతినిధి)పెద్ద అడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల లో తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గరిడి విజయ్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విభాగంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరానికి మరియు ద్వితీయ సంవత్సరానికి ఎంపీసీ,బైపిసి,సీఈసీ మరియు ఏసీఈ గ్రూపులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోనికి ప్రవేశాలకు పొందుటకు విద్యార్థులు పాఠశాలలో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం చరవాణి నెంబర్ 8332063445 సంప్రదించాలని తెలిపారు.

## ప్రజలకు నాణ్యమైన రహదారి

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ... ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం నకిరేకల్ నియోజకవర్గానికి చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. రూ.76 కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రయాణికులు ఎంతో ప్రయోజనం పొందుతారని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, వంతెనలు, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయి.

ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవిన్యూలో నిబద్ధతతో సేవలందించిన మదన్మోహన్ సన్మానించిన ప్రహ్లాద రావు

ప్రజాకలం జూలై 12 ( గద్వాల ప్రతినిధి)

మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన డి. మదన్మోహన్ రెవిన్యూలో తహసిల్దార్ గా సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఈవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావుహాజరై మదన్మోహన్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రహ్లాద రావు మాట్లాడుతూఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ,అంకితభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల ప్రశంసలు పొందడం గొప్ప విషయమన్నారు.రెవిన్యూలో సుదీర్ఘకాలం సేవలందించిన మదన్మోహన్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా కార్యక్రమాలకు కొత్త ఆరంభమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ ఆచారి,చంద్రశేఖర రావు,బాబురావుతదితరులు పాల్గొన్నారు.




# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం



మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుతం 13,51,446 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 42,661 మంది బోధనా సిబ్బంది, సుమారు ఐదు వేల మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణకు మొత్తం 39 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 37 పాఠశాలలు పనిచేస్తున్నాయని చెప్పారు. కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన, అందుబాటు విద్యకు ప్రతీకలని పేర్కొంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, సైన్యం, వాయుసేన, నౌకాదళం, పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రాధాన్యతతో పాటు స్థానిక విద్యార్థులకు కూడా ప్రవేశాల్లో అవకాశం ఉంటుందని వివరించారు.రష్యా, నేపాల్, ఇరాన్ వంటి దేశాల్లో కూడా కేంద్రీయ విద్యాలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ, ప్రముఖ జర్నలిస్టు అర్నబ్ గోస్వామి, సినీనటి ఐశ్వర్య రాయ్ తదితర ప్రముఖులు కేంద్రీయ విద్యాలయాల్లోనే చదువుకున్నారని గుర్తు చేశారు.జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.మంచి స్థలంలో కేంద్రీయ విద్యాలయానికి ఐదు ఎకరాలు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్రీయ విద్యాలయానికి మరో ఐదు ఎకరాల భూమి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం జిల్లాకు గర్వకారణమన్నారు. విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ఎంపీ అరవింద్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో సైనిక్ స్కూల్‌ను కూడా మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు సహజమే అయినప్పటికీ, మిగిలిన సమయంలో ప్రజల సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్గ ఆమోదంతో జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన ఐదు ఎకరాల భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థ జిల్లాకు శాశ్వత ఆస్తిగా నిలుస్తుందన్నారు. శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం తదితర విద్యాసంస్థలు ఒకే ప్రాంతంలో ఏర్పాటు కానున్నాయని చెప్పారు. వాలంతరీ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ చేసిన కృషి అభినందనీయమన్నారు. తెలంగాణను విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ మోడల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ ఛార్జీలు, ఇతర సౌకర్యాల వ్యయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేశ్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్ ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మాలలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

### రోస్టర్ విధానం రద్దు చేయాలి: భద్రాచలం సభలో మంత్రి డా. వివేక్ వెంకటస్వామి, మాలమహానాడు నేతలు




భద్రాచలం, జూలై 12 ప్రజాకలం ప్రతినిధి

ఏజెన్సీ ప్రాంతాల్లో మాలలకు అన్యాయం జరిగే పరిస్థితులను ప్రభుత్వం సహించబోదని, మాలలకు నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు. భద్రాచలంలో ఆదివారం మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన మాలల మహా ర్యాలీ, సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ, "ఏజెన్సీ మాలలకు నేను అండగా ఉంటాను. నా జాతి హక్కుల కోసం పోరాడుతాను" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మాలల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలవుతున్న రోస్టర్ విధానం మాలలకు తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రోస్టర్ విధానాన్ని రద్దు చేసి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో మాలలకు నష్టం కలిగిస్తున్న ప్రభుత్వ విధానాలపై పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. జిల్లా జిల్లాలో మహాసభలు, సమావేశాలు నిర్వహించి, మాలలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు ఎర్రమల రాములు, రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య, ముడిమడుగుల శంకర్, చిట్టిబాబు, దాసోజు రమేష్, లింగాల చింత్రియల రవి, రవికుమార్, దామాల సత్యం, అల్లాడి పౌలరాజ్, ఏవీ రావు, భుయ్యన వీరబాబు, వరద సాయికుమార్, తుమ్మల రాణి, రవీందర్, జయరాజు, రామకృష్ణ, రాజారత్నం, బాషీ, కొప్పుల రామారావు పల్లా రాజశేఖర్, రమేష్, బాలస్వామి, పుట్టి రవి, శివశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కుంటాల, ముధోల్ మండలాల్లో ఎస్ఐఆర్ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



నిర్మల్, జులై 12(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం కుంటాల, ముధోల్ మండలాల్లో పర్యటించారు.

ముందుగా కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన డిజిటలైజేషన్ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ముధోల్ మండలంలోని తరోడ గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ఆన్ లైన్ జరుగుతున్న తీరును, రికార్డుల నమోదు ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు.ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. బిఎల్ఓ యాప్ లో వివరాలను తనిఖీ చేశారు. గడువులోగా ప్రక్రియను మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో తహసిల్దార్ లు కమల్ సింగ్, శ్రీలత, తరోడా సర్పంచ్ అరిఫుద్దీన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతుంది: ఇప్పటివరకు 42 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి: జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా.

నిర్మల్ ,జులై 12(ప్రజా కలం జిల్లా ప్రతినిధి)' జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.ఆదివారం భైంసా పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ప్రతి ఓటరుకు ఎస్ఐఆర్ ఫారములు అందివ్వడం జరిగిందని అన్నారు. ఎస్ఐఆర్ ఫారముల ప్రక్రియ స్వీకరణ కూడా కొనసాగుతుందని వివరించారు. తిరిగి తీసుకున్న ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 42 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు వివరించారు. జిల్లా పరిధి కిందికి వచ్చే 23 మండలాల్లో 7 లక్షల 55 వేల ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టినట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాలలో ప్రక్రియ కాస్త నెమ్మదిగా ఉందని, భైంసా పట్టణానికి సంబంధించి నిన్నటి సాయంత్రం వరకు 20 శాతం ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ పూర్తిచేసినట్లు చెప్పారు.

పట్టణ ప్రాంతాలను ప్రత్యేక జోన్లుగా విభజించి, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ల ద్వారా ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్రంగా అవగాహన కల్పించారు. పలువురు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, వారి సందేహాలు నివృత్తి చేశారు. ప్రతి బిఎల్ఓ తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణకు సహకారం అందించాలని తెలిపారు.



ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, తహసిల్దార్ శశిభూషణ్, ఎంపీడీవో నీరజ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్ఓ సూపర్వైజర్లు, బిఎల్ఓ లు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గాన కోకిలకు ఘన నివాళి

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జూలై 12 (ప్రజా కలం) ప్రముఖ నేపథ్య గాయని, గాన కోకిల ఎస్. జానకి మృతికి సంతాపంగా ప్రవంతి నృత్య కళానికేతన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మెట్‌పల్లి బస్టాండ్ ఆవరణలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ, మున్సిపల్ కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ ఆధ్వర్యంలో జానకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్. జానకి తన అపూర్వ గాన ప్రతిభతో మూడు తరాల సంగీతాభిమానులను అలరించారని కొనియాడారు. దాదాపు 50 వేల పాటలు ఆలపించి భారతీయ సంగీత రంగంలో చెరగని ముద్ర వేసిన ఆమె మరణం సంగీత ప్రపంచానికే తీరని లోటని అన్నారు. దేశంలోని గాయకులు, కళాకారులు, రచయితలు జానకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఆమెకు భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జానకి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గజం రవి మాధవరెడ్డి, ప్రముఖ న్యాయవాది మన్నె గంగాధర్ వేణు, పలువురు కళాకారులు,సంగీతాభిమానులు పాల్గొని ఎస్. జానకికి ఘనంగా నివాళులర్పించారు.

# మెట్‌పల్లిలో పట్టపగలు దారుణం

## శాంతినగర్‌లో యువతి హత్య

మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 12 (ప్రజా కలం) మెట్‌పల్లి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఆదివారం పట్టపగలు ఓ మహిళ దారుణ హత్యకు గురికావడం తీవ్ర కలకలం రేపింది. గుర్తు తెలియని దుండగులు పదునైన ఆయుధంతో మెడపై దాడి చేసి హత్య చేసిన ఘటన స్థానికులను భయాందోళనలకు గురిచేసింది.స్థానికులు, పోలీసుల వివరాల ప్రకారం శాంతినగర్ కాలనీలో నివాసం ఉంటున్న కర్రె సుజాత (34) అనే యువతి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి అత్యంత కిరాతకంగా హత్య చేశారు. మెడపై పదునైన ఆయుధంతో బలంగా నరికి హత్య చేసి



దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న సుజాతను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మెట్‌పల్లి సీఐ సురేశ్ బాబు, ఎస్సై కిరణ్‌కుమార్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో ఘటనాస్థలంలో లభించిన ఆధారాలను సేకరించారు.హత్యకు గల కారణాలపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పాత కక్షలు, వ్యక్తిగత విభేదాలు లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే అంశాలను పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో మెట్‌పల్లి పట్టణంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

దర్యాప్తు ముమ్మరం


మెట్ పల్లి డిఎస్పి రాములు ఆధ్వర్యంలో సిఐ సురేష్ బాబు ఎస్సై కిరణ్ కుమార్ ల నేతృత్వంలో మెట్ పల్లి పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. హంతకుల కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మృతరాలు నివసించే కాలనీలో ఉన్న ఇతరుల చేసిన సీసీ కెమెరాలు ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ ప్రాంతానికి ఎవరెవరు కొత్తగా వచ్చింది పరిశీలిస్తున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

## -అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

జగిత్యాల ప్రతినిధి జులై 12 (ప్రజాకలం)

జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. ఆదివారం జగిత్యాల ఆర్డీవో కార్యాలయంతో పాటు జగిత్యాల రూరల్, అర్బన్ తహసీల్దార్ కార్యాలయాలను ఆమె తనిఖీ చేసి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా అందిన దరఖాస్తులు, వాటి పరిశీలన, నమోదు, పరిష్కార విధానం, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కార్యాలయాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసి,దరఖాస్తుదారులకు తగిన సహాయం అందించాలని సూచించారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రమాణాలను పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ తనిఖీలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, రూరల్ తహసీల్దార్ హకీమ్, అర్బన్ తహసీల్దార్ రామ్ మోహన్, ఎన్నికల విభాగం అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గా బత్తుల నరేష్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 12 (ప్రజాకలం) మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత బత్తుల నరేష్‌ను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గా నియమించారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాసేవలో చురుకుగా పాల్గొంటూ, దళితులు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న నరేష్ సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా బత్తుల నరేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. బత్తుల నరేష్ నియామకం పట్ల 3వ వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# సంప్రదాయాల పరిరక్షణే మన బాధ్యత

## -పెద్దమ్మ తల్లి బోనాల్లో ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,జూలై 12:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధల నడుమ కొనసాగింది.ఈ పవిత్రమైన వేడుకల్లో భాగంగా స్థానిక ఆలయానికి చేరుకున్న ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు



చింతకుంట విజయరమణ రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ బోనాల పండుగను భక్తులు అత్యంత ఉత్సాహంగా జరుపుకోగా,ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు చేసిన ఏర్పాట్లను అభినందించిన ఎమ్మెల్యే,మన సంప్రదాయ పండుగలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొనడంతో పాటు,అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## -వెల్గటూర్ జెడ్ పి హెచ్ ఎస్ 10వ తరగతి 1998--99 బ్యాచ్

## -కిషన్ రావు పేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మండపంలో

వెల్గటూర్, జూలై 12 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ మండపం లో ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వెల్గటూర్ జడ్పీహెచ్ఎస్ 10వ తరగతి 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, పాల్గొన్న రిటైర్ ఎంఈఓ చంద్రయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, బంగారయ్య, లింగయ్య, రవీందర్, కన్నయ్య, అటెండర్ బీమాయ్య, ఉపాధ్యాయు లను సన్మానించడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతు 27 సంవత్స రాల కాలం గడిచిన మమ్మల్ని గుర్తుంచుకొని ఆహ్వానించి చిరుసత్కారం చేసినందుకు పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతు గురువులు చెప్పిన బోధన వలన మేము ప్రయోజకులం అయ్యామని ఉపాధ్యాయు లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది, ఒకవేల పాఠశాల యజమాన్యం ఎధైన సహకారం కావలని అడిగితే తప్పకుండ చేస్తామని పూర్వ విద్యార్థులు చెప్పడం జరిగింది.



# విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

## -14న విద్యాసంస్థల బంద్‌కు ఏబీవీపీ పిలుపు



పెద్దపల్లి,జూలై 12:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.11వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ,ఈ నెల 14న జూనియర్ కళాశాలల నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని విద్యాసంస్థల బంద్‌కు ఏబీవీపీ పిలుపునిచ్చింది.ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఓబీసీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు.రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్పులపై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రభుత్వం నిధుల విడుదలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఏటా 2 లక్షల మంది చదువు మధ్యలోనే ఆపేస్తున్నారని,4.5 లక్షల మంది విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రతి నెలా ఫీజులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,విద్యాశాఖ బాధ్యతలు స్వయంగా తన వద్దే ఉన్నా బకాయిలు విడుదల చేయకపోవడం దుర్మార్గమని, హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీఛార్జీలు,అక్రమ కేసులు బనాయించడం అమానవీయమని ఆయన మండిపడ్డారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బకాయిలు విడుదల చేయాలని,లేనిపక్షంలో విద్యార్థి లోకం ఉద్యమ బాట పట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించిన ఆయన,జూలై 14న చేపట్టే ఈ బంద్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులు,మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అరవింద్,నగర ఉపాధ్యక్షుడు విగ్నేష్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు




పెద్దపల్లి,జూలై 12:
(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని స్థానిక జెండా చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్, బోయిని మనోజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్,యువ నాయకుడు ఉప్పు శివకుమార్ మాట్లాడుతూ 26 ఏళ్లుగా పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడుతూ,రాష్ట్ర అధికార ప్రతినిధిగా టీవీ చర్చల్లో ప్రజల గళాన్ని వినిపిస్తున్న రాకేష్ కుమార్,కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని,భవిష్యత్తులో అసెంబ్లీలో అడుగుపెట్టి పెద్దపల్లి రుణం తీర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిక్షపతి, ఉప సర్పంచ్ మేకల కుమార్,ఆవుల సంతోష్,కంచి నాగరాజ్, సాయి లక్ష్మణ్,సుమన్,పెంచాల శ్రీకాంత్, ముత్యం లక్ష్మణ్,పీర్ల రమేష్,ఠాగూర్ చంద్ సింగ్,పుట్ట గట్టయ్య,కన్నె శివ,ఓం ప్రకాష్,కిషన్,ఫణిందర్,అల్లం మహేందర్,పిట్ట రవీందర్,మల్లేశం,అశోక్,కంచె మధుకర్,ఉనుకొండ ప్రకాష్,అజయ్, వడ్నాల శంకర్, కొమరయ్య,తూముల శ్రీనివాస్,ఉనుకొండ మధుతో పాటు అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐక్యతే సంఘానికి బలం

## -రాష్ట్ర కార్యాచరణకు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మద్దతు



ఎండపల్లి, జూలై 12 : ( ప్రజా కలం ప్రతినిధి )

తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర స్థాయి సమావేశం భువనగిరి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు సీహెచ్. బాబు యాదవ్ జిల్లా తరఫున హాజరై ఉద్యోగుల సమస్యలు, పెండింగ్ డిమాండ్లు, సేవా భద్రత, పదోన్నతులు, సంక్షేమ పథకాల అమలు, పని పరిస్థితుల మెరుగుదల వంటి కీలక అంశాలపై తన అభిప్రాయాలను వెల్ల డించారు. రాష్ట్ర కమిటీ చేపట్టనున్న కార్యాచరణకు జగిత్యాల జిల్లా తరఫున పూర్తి మద్దతు ప్రకటించిన ఆయన ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘం ఆధ్వర్యం లో నిర్వహించే కార్యక్రమాల్లో విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు చురుకుగా పాల్గొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల ఐక్యతే సంఘానికి బలం ఉద్యోగుల సంక్షేమమే మా లక్ష్యమని సీహెచ్. బాబు యాదవ్ పేర్కొన్నారు. సమావేశం లో రాష్ట్రంలోని పలు జిల్లాల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# ఆరోగ్య కేంద్రంలో 'మద్యం' కలకలం

## -నిగ్గుతేల్చే పనిలో పడ్డ డీఎంహెచ్ఓ అధికారులు

వెల్గటూర్, జూలై 12 : ( ప్రజా కలం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బందిపై వచ్చిన ఆరోపణలపై జిల్లా అధికారులు సీరియస్‌గా స్పందించారు. డ్యూటీ సమయం లో మద్యం మత్తులో ఆరోగ్య సిబ్బంది అనే శీర్షికతో వెలువడిన వార్తా కథనాలపై జగిత్యాల జిల్లా కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ ఆదివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ వెల్గటూర్ ఆరోగ్య కేంద్రానికి చేరుకుని, ఆరోపణలకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేశారు. అక్కడ జరిగిన పరిణామాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో



మాట్లాడుతూ నివేదికను పూర్తి చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని, నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ విచారణ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.లవ కుమార్, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# మారపెల్లి క్రిష్ణారెడ్డి హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ

**-పదవి విరమణ చేస్తున్న సందర్భంగా శాలువాతో సన్మానం**

ఎండపల్లి, జూలై 12 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన మారపెల్లి క్రిష్ణారెడ్డి హెడ్ కానిస్టేబుల్ పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఎండపల్లి, రాజారాంపల్లి గ్రామాల ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై కానిస్టేబుల్ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా మారపెల్లి క్రిష్ణారెడ్డి--లావణ్య దంపతులకు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎలేటి శైలేందర్ రెడ్డి బ్రదర్స్, చంద్రారెడ్డి, మేరుగు జాని, గాజుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# బూత్ అధికారులతో ఆదర్శ్ రెడ్డి భేటీ..


**-ఆదర్శ్ రెడ్డి ఇంటికి చేరిన బూత్ స్థాయి అధికారులు.. దరఖాస్తుల స్వీకరణ..**

పటాన్‌చెరు, జులై 12 (ప్రజల కలం)ప్రతినిధి

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు ఈ క్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు నింపిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్న ఎన్నికల యంత్రాంగం,ప్రజలు తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తోంది.ఈ నేపథ్యంలో బూత్ స్థాయి అధికారులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులు పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ,ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకుని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ సాయిలు,పర్యవేక్షకుడు నారాయణ, బూత్ స్థాయి అధికారి సరిత, ఆర్సీపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు..




# గులాబీ గర్జించిన పటాన్‌చెరు

**-ఎస్ఐఆర్‌పై అప్రమత్తం..**

**ప్రతి ఓటు కాపాడుకుందాం: హరీష్‌రావు..**

పటాన్‌చెరు, జూలై 12 (ప్రజా కలం) ప్రతిని

ఎస్ఐఆర్ అవగాహన, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు సదస్సు పటాన్‌చెరులో గూడెం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు ముత్తంగి ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వరకు గూడెం మధుసూదన్‌రెడ్డి,గూడెం విక్రమ్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.హరీష్‌రావు మాట్లాడుతూ, పటాన్‌చెరు బీఆర్ఎస్‌కు కంచుకోట అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని




విమర్శించారు.స్కాముల ప్రభుత్వం పోయి మళ్లీ సంక్షేమ పథకాల ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటును కాపాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిగాచి బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయలేదని, బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. గూడెం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ, రెండు లక్షల బీఆర్ఎస్ సభ్యత్వాలు నమోదు చేసి కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో బాలమల్లు,సత్యనారాయణ, ఆదర్శ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అవినీతి, ఆరోపణలు.

**-పైసలిచ్చినోళ్లకే ఇందిరమ్మ ఇల్లు ఊరిలో కొందరి మద్దతు ఉంటే చాలు..**

**-సర్కారు జారీ చేసిన నిబంధనలు జాన్తానై..**

**-స్పాట్ వెరిఫికేషన్ సమయంలో పంచాయతీ కార్యదర్శి చేతివాటం.**

**-మారేపల్లిలో పక్కా ఇండ్లు ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..**

**-ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు.**




సంగారెడ్డి ప్రతినిధి
జులై 12( ప్రజా కలం):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. ఈ నిబంధనలను ఈ ఊరిలో విధులు నిర్వహిస్తున్న కొండాపూర్ మండలం మారే పల్లి పంచాయతీ కార్యదర్శి తుంగలో తొక్కి మామూళ్లు ముట్టజెప్పిన వారికి మొదటి విడతలోనే ఇండ్లు మంజూరు చేయించి చేతివాటం ప్రదర్శించారు. ఊరిలో మాజీ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధుల మద్దతు ఉంటే చాలు నిబంధనలు జాన్తానై.. మా ఇష్టం వచ్చినోళ్లకే ఇండ్లు మంజూరు చేస్తామంటూ పేదలకు అన్యాయం చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు మొండిచేయి చూపి అందినకాడికి దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకతవకలు చోటు చేసుకుంటున్నా పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలు వస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లిలో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనర్హులను ఎంపిక చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా అనర్హులను ఎంపిక చేశారని ఎంపీడీవోకు, డీపీవోకు ఫిర్యాదు చేసినా నేటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అనంతరం క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శులను జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించారు. ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలైందనే ఆరోపణలు న్నాయి. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఫొటోలు తీస్తూ వివరాలను ఇందిరమ్మ యాప్‌లో అప్‌లోడ్ చేసేటప్పుడు చేతివాటం ప్రదర్శించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత స్థలం ఉన్న లబ్ధిదారుడిని స్పాట్‌లో ఫొటోలు తీసేటప్పుడు పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ యాప్‌లోని లొసుగులను ఆసరాగా చేసుకుని వారికి మామూళ్లు ఇచ్చిన వారికి మాత్రమే అనుకూలంగా వ్యవహరించి ఇండ్ల మంజూరుకు సిఫారసు చేశారని పలువురు ఆరోపిస్తు న్నారు. ఇంటి స్థలానికి సంబంధించిన పత్రాలను ఫొటో తీసి అప్‌లోడ్ చేయడానికి బదులుగా కరెంటు బిల్లును అప్‌లోడ్ చేశారని తెలిసింది. అనంతరం మండలస్థాయి అధికారులను మేనేజ్ చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించారని సమాచారం. దరఖాస్తు చేసుకున్న వ్యక్తి కుటుంబంలో ఎవరి పేరు మీద పక్కా ఇల్లు ఉండరాదని, భూమి పత్రాలు కచ్చితంగా ఉండాలనే నిబం ధనలను తుంగలో తొక్కి మామూళ్లు ముట్టజెప్పిన లబ్ధిదారులకు ఇండ్లు మం జూరు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నా రు. హైదరాబాద్, శంకర్‌పల్లి తదితర పట్టణాల్లో ఖరీదైన భవనాలు కలిగి ఉన్న వ్యక్తులకు, మారేపల్లిలోనే పక్కా ఇల్లు కలిగి ఉన్న లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి మామూళ్లు తీసుకుని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. నంబరు 206438/4260382 దరఖాస్తుదారుకు ఒక్కడే కుమారుడు. ఈ దరఖాస్తుదారు కుటుంబం హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్టలో పక్కా ఇల్లు నిర్మించుకుని దాదాపు 40 సంవత్సరాల నుంచి అక్కడే స్థిరనివాసం ఉంటున్నారు. దరఖాస్తుదారు కుమారుడికి జగద్గిరిగుట్టలో రేషన్‌కార్డు మంజూరు చేయించుకున్నారు. దరఖాస్తుదారు మారేపల్లిలో రేషన్‌కార్డు మంజూరు చేయించుకుని రేషన్ సరుకులు మాత్రం జగద్గిరిగుట్ట తదితర జిల్లాల్లో తీసుకుంటున్నారు. దరఖాస్తుదారు పూర్వీకులతో పాటు తన పేరు మీద భూమి పత్రాలు లేకున్నా పంచాయతీ కార్యదర్శిని మేనేజ్ చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పూర్తయిన అనంతరం దరఖాస్తుదారు కుమారుడు ఇందిరమ్మ ఇల్లుకు మెయిన్ రోడ్డు వైపు షెటర్ ఏర్పాటు చేసి ఇతరులకు కిరాయికి ఇచ్చి వెళ్లేందుకు కొందరు స్థానికులను మేనేజ్ చేస్తున్నారని సమాచారం. పైగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడంతో పాటు పక్కనే గల రెండు గజాల వెడల్పు కలిగిన దారిని, అదే విధంగా మురుగు నీటి కాల్వను కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మించినా పట్టించుకునే వారే కరువయ్యారనే ఆరోపణలున్నాయి. మోరీని, దారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని చట్టం పేర్కొంటున్నా మాజీ సర్పంచ్‌లు, కొందరు మాజీ ప్రజాప్రతినిధులు, పంచా యతీ కార్యదర్శి అక్రమార్కులకే వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ విషయంపై స్థానికులు మారేపల్లి పంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినా నేటి వరకు అక్రమంగా మోరీపై నిర్మించిన ప్రహరీ గోడను, మెట్లను తొలగించడం లేదని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు.



# రిమ్మనగూడలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి

గజ్వేల్ :12 జూలై 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మండలంలోని రిమ్మనగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ మల్కగల్ల కరుణాకర్ ఆధ్వర్యంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



నూతన గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో రిమ్మనగూడ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ రాచకొండ నర్సింలు, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి,గజ్వేల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి,గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుఖేందర్ రెడ్డి,గజ్వేల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంటేరు కొండల్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గ్రామ వార్డు సభ్యులు కనకయ్య, రమేష్, నందిని, బాలమణి, బాలమల్లయ్య, యశ్వంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన గృహాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# గోల్డెన్ జూబ్లీ చేసుకున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మిత్ర బృందం.

**- 50 ఏళ్ల తర్వాత కలిసిన చిన్ననాటి నేస్తాలు.. కౌగిలింతల్లో కరిగిన కాలం**

**- పాత జ్ఞాపకాలతో భావోద్వేగమైన 1975-76 పదవ తరగతి బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం**

**- 2009లో తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసిన “ఆ రోజుల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డాను..చెప్పుకోలేని అవమానాలు ఎదుర్కొన్నాను**

**- ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎలాంటి అక్రమాలకు, అవినీతికి పాల్పడకుండా జీవించాను.**

**- నా వల్ల ఎవరికీ నష్టం జరగకూడదు.. ఎవరికీ కష్టం కలగకూడదనే ఆలోచనతో పనిచేశాను**

సంగారెడ్డి ప్రతినిధి
జులై 12( ప్రజా కలం):

పదో తరగతి గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కాలం పరుగులు తీసింది.. జీవితాలు మారాయి.. బాధ్యతలు పెరిగా యి.. ఎవరి దారిలో వారు సాగిపోయా రు. కానీ 50 ఏళ్ల క్రితం పాఠశాల గదుల్లో చిగురించిన స్నేహం మాత్రం చెక్కుచెదరలేదు. అర్ధ శతాబ్దం తర్వాత చిన్ననాటి నేస్తాలంతా ఒక్కచోట చేరడంతో మల్కాపూర్ శివారులో ఆదివా రం నాడు ఆత్మీయత వెల్లివిరిసింది. సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1975-76 నాటి బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం అపూర్వ జ్ఞాపకాలకు వేదికైంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని తన పదో తరగతి సహచరులతో కలిసి బాల్య జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఎదురుపడిన నేస్తాలను చూడగానే ముఖాల్లో చిరునవ్వులు విరిశాయి. ఒకరినొకరు ఆప్యాయంగా కౌగిలించుకున్నారు. “ఎలా ఉన్నావురా..?” అంటూ పలకరించుకుంటూ ఆనాటి పాఠశాల రోజులు, తరగతి గదుల్లో చేసిన అల్లరి, గురువుల మందలింపులు, కలిసి పంచుకున్న నవ్వులను గుర్తుచేసుకున్నారు. కొన్ని జ్ఞాపకాలు నవ్విస్తే.. మరికొన్ని కళ్లను చెమ్మగిల్లేలా చేశాయి. తమకు అక్షరాలు నేర్పి, జీవితానికి దారి చూపిన గురువులు సైతం సమావేశానికి హాజరుకావడంతో పూర్వ విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. గురువులను ఆప్యాయంగా పలకరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. 50 ఏళ్ల నాటి మిత్రులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు బ్యాచ్‌మేట్లు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఆత్మీయ కలయికలు మున్ముందు కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి వచ్చిన చిన్ననాటి మిత్రులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శాలువాలతో సత్కరించి తన ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. “చాలా ఏళ్ల తర్వాత నా పదో తరగతి స్నేహితు లందరినీ ఇలా ఒకే చోట చూడటం మాటల్లో చెప్పలేని ఆనందాన్ని ఇస్తోంది. చిన్నతనంలో ఎన్నో కష్టాలు చూశాం.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాం. చూస్తుండగానే 50 ఏళ్లు గడిచిపోయాయి ఈ వయసులో కూడా మనమంతా సంతోషంగా కలుసుకోవడం నిజంగా మన అదృష్టం.. దేవుడి దయలి” అని అన్నారు. మీలో ఎవరికైనా ఏ కష్టం వచ్చినా.. అది నా పరిధిలో పరిష్కరించగలిగేది అయితే తప్పకుండా అండగా ఉంటాలి. మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ ముందుంటా. నా రాజకీయ ప్రయాణంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానంటే అందులో మీ ప్రేమ, మీ కృషి, మీ ఆశీస్సులు మరువలేనివి” అని పేర్కొన్నారు. “ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎలాంటి అక్రమాలకు, అవినీతికి పాల్పడకుండా జీవించాను.




నా వల్ల ఎవరికీ నష్టం జరగకూడదు.. ఎవరికీ కష్టం కలగకూడదనే ఆలోచనతో పనిచేశాను. ఈ రోజు నా చిన్ననాటి స్నేహితులైన మీ అందరి ముందు తలెత్తుకుని నిలబడేలా దేవుడు నాకు అవకాశం ఇచ్చాడు. అంతకంటే నాకు కావాల్సింది ఏముంటుంది అన్నారు .

తన భార్య సహకారం ఎంతో ఉందని చింత ప్రభాకర్ గుర్తుచేసుకున్నారు. నేను ఎమ్మెల్యే కావడానికి, మున్సిపల్ చైర్మన్‌గా పనిచేయడానికి నా వెనుక మొదటగా నిలిచింది నా భార్య.లి నేను ప్రజల మధ్య తిరుగుతున్నప్పుడు ఆమె కుటుంబాన్ని చూసుకోకపోయి ఉంటే నా ప్రయాణం మరోలా ఉండేది. నా జీవిత ప్రయాణంలో ఆమె సహకారాన్ని ఎప్పటికీ మరచిపోలేను” అని అన్నారు. 2009లో తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసిన “ఆ రోజుల్లో ఎన్నో ఇబ్బందులు పడ్డాను.. చెప్పుకోలేని అవమానాలు ఎదుర్కొన్నాను. కానీ ప్రజల నిండు మనసు, వారి ప్రేమ, అండదండలే నన్ను నిలబెట్టాయి. ఆ ప్రజల ఆశీస్సులతోనే ఎమ్మెల్యేగా గెలిచాను” అని తెలిపారు. చివరగా చిన్ననాటి మిత్రులతో కలిసి నవ్వులు పంచుకుంటూ, ఫొటోలు దిగుతూ చింత ప్రభాకర్ ఉత్సాహంగా గడిపారు. 50 ఏళ్ల కాలాన్ని వెనక్కి తిప్పినట్టుగా సాగిన ఈ ఆత్మీయ సమ్మేళనం.. ప్రతి ఒక్కరి హృదయంలో మరిచిపోలేని మధుర జ్ఞాపకంగా నిలిచిపోయింది. కార్యక్రమంలో రాములు గౌడ్, ఎం. వెంకటేశం, జనార్దన్, మనోహర్, కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింత సాయినాథ్, సుధీర్ రెడ్డి, చిక్కుల మల్లేశం, రామప్ప, శ్రీధర్ రెడ్డి, చక్రపాణి, విఠల్, పెద్దగొల్ల ఆంజనేయులు, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాల నమోదు సవరణల కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, జులై 12,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బాలాపూర్ మండల కేంద్రం అల్మాస్ గుడలోని మధురానగర్ కాలనీలో ని కమ్యూనిటీ హాల్ లో ఓటర్ల వివరాల నమోదు, సవరణల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ –విచార్ విభాగ్ కో–ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. అయనతో దిండు శ్రీనివాస్ గౌడ్, శంకర్ యాదవ్, శర్మ , రఘు ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్లు 258, 260, 265, 269, 271, 272 లకు సంబంధించిన బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ప్రోగ్రామ్ ప్రాధాన్యతను, ఓటు హక్కును కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.



# ప్రభుత్వ విప్ దయాకర్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం..

## వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

గజ్వేల్:12 జూలై 2026 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ శాసనమండలి ప్రభుత్వ విప్ దయాకర్ మాజీ మంత్రి హరీష్ రావుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆయనను వెంటనే ప్రభుత్వ విప్ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని గజ్వేల్ బీఆర్ఎస్ నాయకుడు ఎన్.సి. సంతోష్ కుమార్ గుప్తా డిమాండ్ చేశారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ వంటి బాధ్యతాయుతమైన పదవిలో ఉండి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు క్రమశిక్షణ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తి ఈ విధంగా వ్యవహరించడం తగదన్నారు.



మాజీ మంత్రి హరీష్ రావు ప్రజాసేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, నిబద్ధత కలిగిన నాయకుడని,ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పార్టీ నాయకుల భాష, ప్రవర్తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని రాజకీయాల్లో హుందాతనాన్ని కాపాడాలని సూచించారు.రాష్ట్రంలో రాజకీయ సంస్కృతి దిగజారుతోందని, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకమైన భాషను ఉపయోగించాలని సంతోష్ కుమార్ గుప్తా అన్నారు. ఇలాంటి అసభ్యకర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో తగిన తీర్పు ఇస్తారని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం విచారకరమని, కాంగ్రెస్ పార్టీ తన నాయకుల ప్రవర్తనను మార్చుకోవాలని ఆయన కోరారు.

## గజ్వేల్‌లో డ్రీమ్ వేవ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్:12 జూలై ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్ లో శ్రీకృష్ణ న్యూరో హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ డ్రీమ్ వేవ్ గ్లోబల్ కార్యాలయాన్ని ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లోబల్ ఎడ్యుకేషన్ డ్రీమ్ యాజమాన్యం అనిల్ గౌడ్ శివారెడ్డి వారి బృందానికి శుభాకాంక్షలు తెలిపారు,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు చేస్తున్న కృషిని అభినందించి, యువత స్వశక్తితో అన్ని




రంగాల్లో రాణించాలని అన్నారు, అనంతరం గ్లోబల్ ఎడ్యుకేషన్ యాజమాన్యం వారు మాట్లాడుతూ గజ్వేల్ చుట్టుపక్క విద్యార్థినీ విద్యార్థులు గ్లోబల్ ఎడ్యుకేషన్ డ్రీమ్ వేవ్ గ్లోబల్ ను సద్వినియోగం చేసుకోవాలి విదేశాల్లో చదువు కోసం అమెరికా,బ్రిటన్ కెనడా ఆస్ట్రేలియా ఫ్రాన్స్ జర్మనీ, డ్రీమ్ వేవ్ గ్లోబల్ విదేశీ విద్య కోసం అన్వేషించే విద్యార్థులకు, నిపుణులకు ఒక ప్రముఖ గమ్యస్థానం, విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు, వీసా ప్రాసెసింగ్,మరియు స్కాలర్‌షిప్ మార్గదర్శకాలను అందించే కన్సల్టెన్సీ లేదా సంస్థగా ఇది సేవలు అందిస్తుంది. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనే మీ కలలను సాకారం చేసుకోవడానికి డ్రీమ్ వేవ్ గ్లోబల్ మీకు అన్నిరకాల సేవలతో మార్గదర్శకంగా ఉంటుంది అన్నారు,మా ఫోన్ నెంబర్లు 9618509994, 7823749071 అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ , నాయకులు సమీర్,నరేష్ గౌడ్,జాకీర్, తఖియోద్దీన్, ఫైజల్,కొండల్ రెడ్డి,బాను గౌడ్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు ప్రచారం

మహేశ్వరం, జులై 12,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం నాదర్‌గుల్ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి వార్డు నెం. 57 నాదర్‌గుల్‌లో ఓటర్ నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. యువతను ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించడం, ప్రతి ఇంటికి వెళ్లి ఫారం–6, ఫారం–8లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుభాన్ యాదవ్ మాట్లాడుతూ "యువతే దేశ భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ ఇస్తుంది. అందుకే అందరూ కాంగ్రెస్ జెండా కిందకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, మరాఠీ నర్సింగ్ రావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు ప్రచారం

మహేశ్వరం, జులై 12,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం నాదర్‌గుల్, బాలాపూర్ మండలం: రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి వార్డు నెం. 57 నాదర్‌గుల్‌లో ఓటర్ నమోదు ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.యువతను ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించడం, ప్రతి ఇంటికి వెళ్లి ఫారం–6, ఫారం–8లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుభాన్ యాదవ్ మాట్లాడుతూ "యువతే దేశ భవిష్యత్తు. కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు, రైతులకు రుణమాఫీ ఇస్తుంది. అందుకే అందరూ కాంగ్రెస్ జెండా కిందకు రావాలని" పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, మరాఠీ నర్సింగ్ రావు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ కోసం జులై 15న ఇందిరాపార్క్ వద్ద సీపీఎం మహాధర్నా

### - ఉద్యోగాలు భర్తీ చేస్తామని యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
### - సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు - మహాధర్నా కరపత్రం విడుదల




సంగారెడ్డి ప్రతినిధి జులై 12( ప్రజా కలం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 15న హైదరాబాద్లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేపడుతున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో సిపిఎం జిల్లా కార్యాలయంలో కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ పేరుతో యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. భారతదేశం నేడు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశం మనదన్నారు. యువశక్తి సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారనీ తెలిపారు. నిరుద్యోగ కోరల్లో చిక్కిన యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకమవుతుందని, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉందనీ తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు కావస్తున్నా నేటికి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవన్నారు. నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతున్నదనీ తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఏమీ ఎరుగనట్లు నిరుద్యోగ యువత ఆశలతో రాజకీయాలు చేస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నాయన్నారు. తమ అధీనంలో ఉండే ప్రభుత్వ కొలువుల నియామకాలను చేపట్టడంలో రెండు ప్రభుత్వాలు మీన వేషాలు లెక్కిస్తున్నాయన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీతో 2014లో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చి 12 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాల కోసం ప్రశ్నించే యువతకు సమాధానం చెప్పాల్సిన పాలకులు, పకోడీలు, బజ్జీలు వేయడం కూడా ఉద్యోగాలే అంటూ వ్యాఖ్యలు చేయడం అత్యంత, బాధ్యతారహితమైన వైఖరన్నారు. మోడీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత ఐటీ రంగం వేలసంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామన్న హామి నెరవేరలేదన్నారు. మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప కొత్త రిక్రూట్మెంట్లులేవన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదన్నారు. మరోవైపు ఈ సంస్థలను ప్రైవేటికి అప్పగిస్తూ ఉద్యోగాలను కుదించేస్తున్నదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, వేలాది మంది యువత త్యాగాలు, నిరుద్యోగుల ఆత్మబలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందనీ తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నిరుద్యోగ సమస్య కూడా ప్రధానమైందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందన్నారు. కానీ పూర్తిస్థాయిలో ఉద్యోగుల ప్రకటనలు తప్ప భర్తీలు లేవని విమర్శించారు. నిరుద్యోగ యువత జూలై 15 ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సఫాయి నుండి సర్పంచ్ గా ఎన్నికైన బక్కని లక్ష్మమ్మ

## - బక్కని లక్ష్మమ్మ కు ఎమ్మార్పీఎస్ అభినందనలు

### - 20 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా ప్రజలకు సేవలు అందించిన బక్కని లక్ష్మమ్మ
### - అదే గ్రామానికి అదే గ్రామ పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ గా ఎన్నిక కావడం విశేషం

మహేశ్వరం, జులై 12,(ప్రజా కలం ప్రత్యేకం )

కల్వకోలు గ్రామపంచాయతీకి స్వతంత్ర సర్పంచ్ గా బక్కని లక్ష్మమ్మ గెలుపొందిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ తరుపున వారింటికి వెళ్లి లక్ష్మమ్మ, రవి గార్లను శాలువాతో సత్కరించిలి ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మహేశ్వరం మండలం, కల్వకోలు గ్రామ పంచాయతీకి రవి మాదిగ, వయస్సులో పెద్దవారైనా వారి తల్లిని, పారిశుద్ధ్య కార్మికురాలైనా లక్ష్మమ్మను పెట్టి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయించి గెలిపించాడు.వారి నేపథ్యం తల్లిగారు 20 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా ఊరికి, ఆ ఊరి ప్రజలకు సేవ చేస్తే, తన కుమారుడు 20 ఏళ్లుగా బక్కని రవి మాదిగ గారు కూడా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అన్నకు నమ్మిన బంటుగా, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధిగా, ఉద్యమంలో భాగమై జాతి కోసం, సమాజ బాగు కోసం ప్రజలకు సేవ చేస్తూ శ్రమించారు. ఉద్యమకారుడుగా ప్రజలకు అండగా నిలిచాడు, ఎన్నో సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఆపదైన, సాపదైనా కష్టమైన, ఎవరికి కన్నీళ్లొచ్చినా తోడుగా నిలబడ్డాడు. అది కుటుంబ సమస్య ఐనా, పంచాయితీ ఐనా, బడి ఐనా, ఆసుపత్రి ఐనా, పోలీస్ స్టేషన్ సమస్య ఐనా ఇలా తన దృష్టికి వచ్చిన ప్రతీ అంశంలో భాగమై ప్రజలకు సాయం చేశాడు.ఎమ్మార్పీఎస్ లో నాయకుడిగా ఉద్యమ కార్యాచరణ అమలు చేసే కాడ అనేక కష్టాలను అనుభవించారు, ఆకలి బాధలను, ప్రయాణపు ఇబ్బందులను, దీక్షలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలల్లో పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ, వికలాంగ, వృద్ధాప్య పెన్షన్ పెరుగుదల, రేషన్ కోట బియ్యం పెంపు, తెలంగాణ ఉద్యమం, ఆడబిడ్డల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టుల సాధించి అన్ని వర్గాల ప్రజల కోసం మందకృష్ణన్న నాయకత్వంలో పోరాడి ప్రజలకు మేలు చేసే పథకాలు అందేలా నిబద్ధతతో ఉద్యమించాడు.అందుకే గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రధాన రాజకీయ పార్టీలను పక్కకు పెట్టి, ఎన్నికల రణక్షేత్రంలో అడుగడుగునా కుట్రలు, కుయుక్తులు, ఎత్తులు, పై ఎత్తులతో క్షణం, క్షణం ఒక యుద్ధంలా సాగినా, సుదీర్ఘమైన రాజకీయ అనుభవం కలిగిన నాయకులు పోటీకి దిగినా, అధికార పార్టీ నేతలు ఒకవైపు, ప్రతిపక్ష పార్టీగా అధికారంలో ఉన్న ఎమ్మెల్యే మరొకవైపు ప్రధానంగా దృష్టి పెట్టినా, వారి రాజకీయ అధికార కోటలని పటాపంచలు చేసి ఎమ్మార్పీఎస్ నాయకుడిగా బరిలో నిలిచి కల్వకోల్ గ్రామ పంచాయతి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా తన తల్లిని పెట్టి గెలవడం అంటే మామూలు విషయం కాదు.గ్రామపంచాయతీ కార్యాలయం బయట నిలబడే స్థాయి నుంచి అదే గ్రామపంచాయతీలో కుర్చీలో కూర్చొని నిర్ణయాలు తీసుకునే స్థాయికి తన తల్లిని తీసుకురావడం అంటేనే ఒక చరిత్ర ఆ ఘన చరిత్రను గ్రామములో నిర్మించి, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో తన తల్లితో సర్పంచ్ కోరికను నెరవేర్చుకుని బక్కని లక్ష్మమ్మ రవిగా మారిన, మా''బక్కని రవి మాదిగ''కు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాం.

సర్పంచ్ గా గెలిచిన మీ విజయాన్ని మీరు చేసిన సేవకు గ్రామ ప్రజలు చేసిన పట్టాభిషేకంగా మేం భావిస్తున్నాం.. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో శ్రమించిన విధానానికి, ఉద్యమ నాయకుడిగా చేసిన సేవకు చిహ్నంగా తమరి గెలువును చూస్తున్నాం.. ఇది ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితపు విజయంగా అభివర్ణిస్తున్నాం.గౌతమి పుత్ర శాతకర్ణిలో తన తల్లి పేరును ముందు పెట్టుకున్నట్టుగా, బక్కని లక్ష్మమ్మ - రవిగా మారిన సందర్భం కూడా ఒక స్ఫూర్తిదాయకమైన సందేశమే. ఇలా సందేశాలకు, స్ఫూర్తిదాయకమైన విజయాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన కల్వకోల్ సర్పంచ్ పదవిని సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మీ పాలనకు ఓ ప్రత్యేకమైన గుర్తింపును, గౌరవాన్ని తీసుకురావాలని, గ్రామ ప్రజల మన్ననలు పొందేలా, ప్రజలకు మరింత సేవలు అందించి గొప్ప పేరును సంపాదించుకోవాలని కోరుకుంటున్నాం. గౌతమీ'పుత్రుడు తన తల్లి పేరును ముందు పెట్టుకొని దక్కన్ ప్రాంతంలో శాతవాహన సామ్రాజ్యాన్ని నిర్మించి ప్రజా పాలకుడిగా మారినట్టుగానే, సర్పంచ్ పదవితో మొదలైన బక్కని రవి మాదిగ గారి రాజకీయ ప్రస్థానం ప్రజల ఆశీర్వాదంతో మరింత ఉన్నతమైన పదవులు పొంది ఉన్నత స్థాయికి ఎదగాలని, మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని కోరుకుంటున్నాం.అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తరపున, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పక్షాన మరియు రంగారెడ్డి జిల్లా కమిటీ పక్షాన మరొకసారి మా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాతోపాటు ఎమ్మార్పీఎస్సీ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహా మాదిగ, పి శ్రీనివాస్ మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం విధుల్లో సర్ అధికార యంత్రాంగం

- ఉద్యోగులు ఎన్యూమరేషన్ ఫారమ్స్ పూర్తి చేసి ఇవ్వాలి
- దొంగఓట్లను తొలగిద్దాం- మన ఓట్లను కాపాడుకుందాం
- కుటుంబంతో కలిసి ఎన్యూమరేష్ ఫామ్స్ నింపి ఇచ్చిన
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, జులై 12,(ప్రజా కలం)

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తి చేసేందుకు బి ఎల్ ఓ లు, అధికారులు ఆదివారం కూడా పని చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కొనియాడారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉపాధి, ఉద్యోగాలు చేసేవారు ఆదివారం సెలవు దినం రోజున వినియోగించుకోవాలని కెఎల్ఆర్ కోరారు.ఈనెల 24తో సర్ గడువు ముగుస్తున్నందున్న ఎన్యూమరేషన్ ఫారమ్స్ ను పూర్తి చేసే బి ఎల్ ఓ కు అందజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఉన్న బి ఎల్ ఏ లు సైతం అక్రమ ఓట్లను తొలగించేలా అధికార యంత్రాంగానికి, బి ఎల్ ఓ లకు సహకరించాలని కిచ్చెన్న సూచించారు.ఎన్యూమరేషన్ ఫారమ్స్ అందని వారు సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద ఓటర్ సమగ్ర సవరణ ఫారమ్స్ అందిస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్స్ లో తప్పులు లేకుండా నింపి బి ఎల్ ఓ లకు ఇవ్వాలని కోరారు. నిర్లక్ష్యం చేసినా ఓటు గల్లంతు అయ్యే ప్రమాదం ఉందన్నారు. లేదా ఆన్ లైన్ ద్వారా మీఓటును అప్ డేట్ చేసుకోవాలని సూచించారు. దొంగఓట్లను ఏరిపారే ప్రక్రియ సర్ ద్వారా కొనసాగుతుందని అందువల్ల నిజమైన ఓటర్లు తమ ఓటును కాపాడుకోవాలని కె ఎల్ ఆర్ కోరారు.



# బి ఎల్ ఓ తో కాంగ్రెస్ పార్టీ కి చెందిన బి ఎల్ ఏ లతో సమావేశమైన టీపీసీసీ సెక్రెటరీ ఏలిమిటి అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, జులై 12, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ డివిజన్(62) జిహెచ్ఎంసి పరిధిలో పాత గ్రామంలో బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న సర్ కార్యక్రమం జరుగుతున్నందున బి ఎల్ ఓ తో కాంగ్రెస్ పార్టీ కి చెందిన బి ఎల్ ఏ లతో సమావేశమై జరిగే కార్యక్రమాన్ని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రెటరీ ఏలిమిటి అమరేందర్ రెడ్డి పరిష్కరించారు. బి ఎల్ ఓ, బిఎల్ఏ అందర్నీ సమన్వయపరిచి ఓటర్లతో ఏ విధంగా వివరించాలో దశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, కంటెస్టెడ్ ఎంపీటీసీ ఎర్ర సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ బి వశ్రీలు వంగేటి మధుసూధన్ రెడ్డి,రావుల లింగం,మకల కిరణ్,మేకల మహేందర్, యువ నాయకులు చింతకింది భాను, సాయి, సాయి ముదిరాజ్, దిలీప్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ

# బీజేపీకి పెరుగుతున్న ప్రజాదరణ

**అందెల సమక్షంలో పార్టీలో చేరిన వివిధ కాలనీ వాసులు**

**మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్**

**బిజెపి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజు**




మహేశ్వరం, జులై 12,(ప్రజా కలం)
ప్రజా సంక్షేమ లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ సర్కిల్ ప్రశాంతి హిల్స్ డివిజన్ లోని జనప్రియ నగర్ అయోధ్య నగర్ కాలనీవాసులు బిజెపి జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి రాజు ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీరాములు కాలనీ వాసు లకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ దేశాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి లిఅధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి ప్రధాన కార్యదర్శి. ఇంద్రావత్ రవి నాయక్ సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ నాగభూషణం,. రఘునాథ్, బాలరాజు, సాయినాథ్ కిరణ్,రామకృష్ణ ముదిరాజ్ అభిమన్యు మల్లేష్ పార్టీలో చేరినవారిలో అనసూయ, బాలమణి, పవని, పూర్ణిమ, పి. సత్యవతి, కె. అనూరాధ, కె. ఉమాదేవి, వై. రమ్య, ఎం. స్వేత, సాయి కిరణ్, ఎం. అరుణ్ కుమార్, వై.వి. అనూప్ భూషణ్, కె. శ్రీకాంత్, మొహమ్మద్ హసన్, టి. పెంటయ్య, నాగేష్ కుమార్, ఆర్. సైదాచారి, పాండురంగ చారి ఎల్., గణేష్ బి., డి. సాయినాథ్, కె. శ్రీనివాస్, వి. రఘునాథ్, రాజు ఎం., పండు, రామకృష్ణ, అభిమన్యు, యాదమ్మ, పి. అనసూయ, నాగలక్ష్మి, శ్యామల, అన్న పూర్ణ, మహాలక్ష్మి, పి. అరవింద్, శంకర్, శివ, వి. క్రాంతి కిరణ్, ఎస్. అవినాష్, రాంబాబు, లలిత్ కుమార్, బిక్షపతి బాలరాజ్ తదితరులు ఉన్నారు.

# హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**-మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి -మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**




షాబాద్, జులై 27 (ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆరుగురి హత్యకు గురైన బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివారం మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబాన్ని సబితా రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. 1 కోటి డిపాజిట్ చేయాలని, వికలాంగురాలు అయిన బాధిత బాలిక సోదరి మేఘనను ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిర్లక్ష్యం వహించిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతుగా రూ. 5లక్షలు ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లూపిన్ వరంగల్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

హనుమకొండ
జూలై 12 ప్రజా కలం ప్రతినిధి
పరుగులు ఆరోగ్యం కోసఀ రక్తదానం ప్రాణాల కోసం అనే నినాదంతో లూపిన్ వరంగల్ కమ్యూనిటీ తమ 15వ రన్ పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండలోని భారత రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి భారత రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జెన్-జెడ్ యువత ఫిట్‌నెస్‌తో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకోవాలి. పరుగులు ఆరోగ్యాన్ని పెంపొందిస్తే, రక్తదానం




ప్రాణాలను కాపాడుతుంది. యువత స్వచ్ఛంద రక్తదానం,ఆరోగ్య అవగాహన మరియు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరానికి యువత విశేషంగా స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సమాజ సేవే లక్ష్యంగా పలువురు యువకులు ముందుకు వచ్చి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి విశేషంగా సహకరించిన కె.దీపక్ రెడ్డి,ఎం.రాజా విక్రమ్ రెడ్డిలకు లూపిన్ కమ్యూనిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ శిబిరాన్ని లూపిన్ కోర్ టీమ్ సభ్యులు శ్రీకర్ తాటికొండ, విష్ణాత్ నమోజు, సిద్ధార్థ్ మాతూరి, గోపు సాత్విక్, వంశీ గౌడ్ బొల్లపెల్లి,శేష ఎంజాల,విశ్వక్ నోముల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మొహమ్మద్ నేహాల్,శృతి,హర్షిణి రెడ్డి, భారత రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు, కార్యక్రమానికి సహకరించిన వాలంటీర్లు,మిత్రులు, శ్రేయోభి లాషులకు లూపిన్ కమ్యూనిటీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఫిట్‌నెస్‌తో పాటు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని సేవా కార్యక్రమా లను నిర్వహిస్తామని లూపిన్ నిర్వాహకులు తెలిపారు.

# రంగారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమైక్య ఉపాధ్యక్షురాలుగా బి యాదమ్మ



మహేశ్వరం, జులై 05 (ప్రజా కలం )
భారత జాతీయ మహిళా సమైక్య రంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభ లు రాజేంద్రనగర్ సి. పి. ఐ. రంగారెడ్డిజిల్లా పార్టీ ఆఫీసులో జరిగింది.
ఆ సభలో బాలాపూర్ మండలం నుంచి రంగారెడ్డి జిల్లా భారత జాతీయ మహిళా సమైక్య ఉపాధ్యక్షురాలుగా బి యాదమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లెనిన్ నగర్ లో ఈరోజు గెలుపొందిన బి యాదమ్మ కి మహిళలు శాలువాతో సన్మానం చేసి. యాదమ్మ ఇలాంటి పదవులు మును ముందు మరి ఇంకెన్నో చేపట్టాలని ఆశిస్తూ మాట్లాడిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి యాదమ్మ పేదరికం లో పుట్టి ఎర్రజెండా పార్టీపై మక్కువతో పార్టీలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ ఏ పిలిపిచ్చిన ముందుండి పోరాడే మనస్తత్వం ఆమెది. గతంలో రావి నారాయణరెడ్డి కాలనీలో సిలిండర్ పేలి గుడిసెలు కాళీ బూడిదైతే యాదమ్మ వారికి ఆర్థిక సాయం చేసి పేదవారికి అండగా నిలిచింది. ఈ రోజుల్లో ఎవరైనా ఇస్తే తీసుకునే మనస్తత్వమే తప్ప మనం ఇతరులకు సహాయం చేయాలి అనే ఆలోచన ఏ ఒక్కరికి లేదు. యాదమ్మ ఎల్లవేళలా పేదవాళ్ల గురించి ఆలోచించి బాలాపూర్ మండలంలో ఉన్న మహిళలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇప్పియాలని ఎన్ని పోరాటాలు మాతో కలిసి చేసినది నేను తప్పనిసరిగా బాలాపూర్ మండలంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేపిస్తానని రేషన్ కార్డు ఆధార్ కార్డు లేని మహిళలు యాదమ్మ తో పనిచేయించుకోగలరని ఆశిస్తున్నాను బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందంగా చంద్రశేఖర్ రెడ్డి

# వసతి గృహాల్లో మెరుగైన సేవలు..!

- **నాణ్యమైన విద్య కూటమి ప్రభుత్వ ధ్యేయం**
- **ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**
- **గన్నేరుకొయ్యపాడులోని వసతి గృహంలో**
- **ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ**



ఎటపాక ,
జులై 12 ప్రజాకలం ప్రతినిధి :
వసతి గృహాల్లో మెరుగైన సేవలు , నాణ్యమైన విద్య కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌరిదేవిపేట పంచాయతీ గన్నేరుకొయ్యపాడులోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నాణ్యమైన (యూనిఫాం) ఏకరూప దుస్తులను ఆదివారం నాడు వైస్ ఎంపీపీ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. చదువు ఒక్కటే కాకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తూ అండగా నిలుస్తుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం వీరి బాగోగులు గాలికొదిలేసిందని దుయ్యబట్టారు. గత ప్రభుత్వం కంటే రాష్ట్రం మొత్తంలో 10 శాతం అనగా రూ. 99 కోట్లు అదనపు భారమైన కూడా విద్యార్థుల పట్ల ప్రేమతో కూటమి ప్రభుత్వం మెనూ విధానాన్ని మెరుగుపరచడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకు వస్తున్న మంత్రి నారా లోకేష్ బాబు పనితీరు కార్పొరేట్ పాఠశాల స్థాయిలో ఇచ్చే (యూనిఫాం) దుస్తులు అందించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వసతి గృహంలో విద్యార్థుల మెనూ , తయారు చేసిన వంటకాలను వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు , గౌరిదేవిపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము , లక్ష్మీపురం జనసేన నాయకులు మూల సతీష్ , మల్లెల లక్ష్మణరావు , వార్డెన్ నవీన్ , సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలిగా సావిత్రి బాధ్యతలు.



( వరంగల్/ పర్వతగిరి)
జూలై 12, ప్రజాకలం ప్రతినిది.
కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షురాలిగా ఇస్లావత్ సావిత్రి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియామక పత్రాన్ని అందజేసి, శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి మరింత పాటు పడాలని సూచించారు. ఈ సందర్భంగా ఇస్లావత్ సావిత్రి మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండి అందరి సహకారంతో పార్టీని ముందుకు తీసుకు వెళ్తానని చెప్పారు.
తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు, నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి సర్పంచ్ శంకర్, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రావు, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గౌడుగు భిక్షపతి, చౌటుపల్లి పీఏసీఎస్ చైర్మెన్ గొర్రె దేవేందర్, పర్వతగిరి గ్రామశాఖ అధ్యక్షుడు కుసం రామచంద్రు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్నేని దంపతులను పరామర్శించిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి.

(వరంగల్ /పర్వతగిరి) జూలై 12, ప్రజాకలం ప్రతినిధి.
తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టాజాబాదీ - టెస్కాబ్) మాజీ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు సతీమణి మాజీ ఎంపీపీ మధుమతి తల్లి మెట్టుపల్లి జయప్రద గారి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పెద్దపల్లి జిల్లా ధార్మరంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని జయప్రద గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మార్నేని దంపతులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్ల ఫోరమ్ ఉపాధ్యక్షులు కొమ్ము రమేష్, మండల



ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరెడ్ల సంతోష్, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వంగ సాయికృష్ణ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గులవాగు ప్రాజెక్టు రైతులకు సాగునీటి విడుదల...

**ముఖ్య అతిథిగా గేట్లు ఎత్తిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య....**

మల్హర్, జూలై 12 ప్రజాకలం ప్రతినిధి...
మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలోని బొగ్గులవాగు ప్రాజెక్టు నుండి పంట పొలాలకు సాగునీటిని ఆదివారం అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి, వల్లెంకుంట, కొయ్యూరు, రుద్రారం గ్రామాల సర్పంచ్‌లు జంగిడి శ్రీనివాస్, రజిత రమేష్ రెడ్డి, కొండ రాజమ్మ, చంద్రగిరి సంపత్ పాల్గొన్నారు. అలాగే ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మిరాజు, వార్డు సభ్యులు మేరుగు శ్రీనివాస్, లావుడ్య రవీందర్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తొగరి శంకర్, అజ్మీర శివ, ధబ్బెట నాగేష్, అక్కినవేని సమ్మయ్య, లావుడ్య సారయ్య, దుద్దిళ్ళ సత్యం మరియు పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ముప్పై ఏళ్ల పండుగ**

**పట్టు వస్త్రాలతో ఉపాధ్యాయులకు నారికేళ సన్మానం**

**30 ఏళ్ల అనుభవాలను నెమరేసుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు**

ప్రజా కలం జూలై 12 (గద్వాల ప్రతినిధి)
జోగులాంబ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1996-97 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పట్టణంలోని అనంత ఫంక్షన్ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళతాళాలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం శాలువా, పూలమాలలతో పట్టు వస్త్రాలు మరియు పండ్లు ఫలహారాలతో నారీకేల ఘనంగా సన్మానం చేశారు. ముప్పై ఏళ్ల తర్వాత చదువు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తించుకొని వారిని స్వయంగా తీసుకొచ్చి ఇలా సన్మానించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని, మా జీవితంలో ఇది ఒక తీపి గుర్తుగా గుర్తించుకుంటామని ఉపాధ్యాయులు తమ సంతోషం వెలిబుచ్చారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# కంజర్ గురుకుల ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసు

## : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 12:

ప్రభుత్వ విద్యాసంస్థల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని కంజర్ గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల--కళాశాల ప్రిన్సిపాల్ విజయలతకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.



నివేదిక ఆధారంగా చర్యలు:ప్రభుత్వ విద్యాసంస్థలను క్షేత్రస్థాయిలో సందర్శించి, వాటి నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ గతంలో ఆదేశించారు. ఈ నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కంజర్ గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన అధికారులు.. అక్కడ పలు నిర్వహణ లోపాలు ఉన్నట్లు గుర్తించారు. జోనల్ అధికారి సమర్పించిన ఈ తనిఖీ నివేదికను పరిశీలించిన కలెక్టర్, గురుకుల నిర్వహణలో నిర్లక్ష్యం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించి ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.అలసత్వం వహిస్తే కఠిన చర్యలు:ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల నిర్వహణలో అలసత్వ ధోరణిని ఉపేక్షించేది లేదన్నారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉందని ఆమె పేర్కొన్నారు.

## హస కొత్తూర్ గ్రామంలో 'ఎస్ఐఆర్' కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ భుజంగరావు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూలై 12:

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలోని హస కొత్తూర్ గ్రామంలో ఆదివారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు



కలెక్టర్ భుజంగరావు క్షేత్రస్థాయిలో పర్యటించి, జరుగుతున్న పనులను నిశితంగా పరిశీలించారు. గ్రామంలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్యుమరేషన్ ప్రక్రియ ఎంతవరకు వచ్చిందో అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఒక్క ఫామ్ కూడా మిస్ కాకుండా వంద శాతం నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని బూత్ స్థాయి అధికారులకు (బిఎల్ఓలకు) స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు లోబడి ఆన్‌లైన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఎం. నరేష్, గ్రామ సర్పంచ్ నలిమేల రేవతి గంగారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శరత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య, జీపీఓ శ్రీకాంత్, వార్డు సభ్యుడు కుందేటి శ్రీనివాస్, ఐకేపీ సీసీ అలేఖ్య, వీవోఏలు మరియు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మహిఫీ లే పైజానే ఔలియా ఉరుసు ఉత్సవాలు జరుగును.

( వరంగల్/పర్వతగిరి) జులై 12, ప్రజాకలం ప్రతినిధి.



పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో సోమవారం రోజున మగ్రిబ్ నమాజ్ తర్వాత హజరత్ సయ్యదిన తాజుద్దీన్ ఔలియా నాగ్ పురి రమతుల్లా ఆలై నాగ్ పూర్ షరీఫ్ ఉరుస్ ముబారక్ సందర్భంగా ఖాన్ ఖా ఇ ముహమ్మదీ అజ్మీరి నుస్రతి కల్లేడ యందు మా పీరో ముర్షదు హజరత్ సయ్యద్ మీర్ నుస్రత్ అలీ ఖాద్రి చిష్తి సాబిరి నక్షబంది షోహర్వర్ది రిఫాయి షావలి ఇలాహి దామత్ బర్కాతు హు నిఘాయేకరంతో తాజుల్ ఔలియా నిస్బత్ మై ఫీల్ జరుగును. మైఫిల్ తర్వాత భోజనం (లంగర్) సౌకర్యం కలదు ఆడవారికి ప్రత్యేక పరదా సౌకర్యం కలదు కావున ఆశికా నే ఔలియా కులమతాలకతీతంగా ఇట్టి బాబర్కత్ మైఫిల్ కు అందరూ అధిక సంఖ్యలో రాగలరని కోరుచున్నా ము Call 9704850144.



## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న బిపిఎస్ ఒలంపియాడ్ విద్యార్థులు

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ హెచ్ఎంటి గ్రౌండ్ లో తెలంగాణ విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ గుడి యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా చేసుకుని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి భరత్ సింహా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనేపథ్యంలో చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు తల్లి పేరిట చెట్టు అనే నినాదం చేస్తూ అత్యంత ఉత్సాహంతో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తాము కూడా తమ ఇంటి ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో కొండా శ్రీకాంత్, రణవీత్ గుప్తా, శ్రీనాగ దీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

వలిగొండ జూలై 12 ప్రజాకలం:భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.ఆదివారం ఆయన వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు.ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్న ప్రక్రియని పరిశీలించి,వాళ్ళు ఎలా చేస్తున్నారు ఒక్కో ఫారం ఫిల్ చేయడానికి ఎంత సమయం పడుతుందని, తెలుసుకున్నారు.ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారన్నారు.బయటి రాష్ట్రాల నుండి వచ్చిన ఇక్కడ ఉన్న వారి వివరాలు ఎలా సేకరిస్తున్నారని, జాగ్రత్తగా నింపాలన్నారు..ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ దశరథ,బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వలిగొండ జులై 12 ప్రజాకలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మన గ్రోమోర్ దుకాణంలో ఎరువుల విక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.యూరియా,డిఏపి ఎంత స్టాకు ఉందో,ఎంత మంది రైతులకు పంపిణీ చేశారని, అడిగారు.రైతులు డైరెక్ట్ గా వచ్చి కొనుగోలు చేసుకున్నారా,లేక ఫెర్టిలైజర్ యాప్ లో బుక్ చేసుకున్న వారికి



అమ్ముతున్నారని,యాప్ లో తనిఖీ చేశారు.దుకాణం ముందు సూచిక బోర్డు తప్పనిసరి ఉంచాలని,సూచిక బోర్డుపై ఎరువుల మందులు,విత్తనాలు ధరల పట్టికలో ధరలు రాయాలని, రైతులకు సరైన ధరలకు అమ్మాలని సూచించారు.అదే విధంగా రైతులకు ఎరువులు విత్తనాలు నాణ్యతమైనవి అందించాలని,కాలం చెల్లిన (ఎక్స్ పైర్) మందులను రైతులకు అమ్మరాదని పేర్కొన్నారు.ఈ సంవత్సరం వర్షాలు తక్కువ ఉన్నందున వరి కాకుండా కందులు,పత్తి, పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దశరథ,మండల వ్యవసాయ శాఖ అధికారి అంజనీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్యానేల్ కు ఘన సన్మానం గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

ప్రజా కలం జులై 12 (గద్వాల ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామంలో మొన్న జరిగిన చేనేత సహకార ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్యానేల్ మొత్తం 9 మంది అభ్యర్థులకు గాను 6 మంది విజయం సాధించి,చేనేత సహకా ర సంఘాన్ని టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ సంద ర్భంగా మాచర్ల చేనేత సహకార సంఘం సభ్యులకు బాసు హను మంతు నాయుడు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచు సాకి డేవిడ్,ఉప సర్పంచు బాసు గోపాల్, నూర్ పాషా,కిష్టప్ప,యు.తిరుమలేష్, రాజు నాయుడు,ఉరుకుంద శెట్టి, రాజ్ గోపాల్, నాయుడు,రాజు,వీరేష్,నర్సింలు, హరికృష్ణ, జయన్న, గోవిందు, అంజి, వెంకటేష్, రాము,మరియు చేనేత సహకార సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంపొందించవచ్చు: భరత్ సింహారెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంపొందించవచ్చని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం న్యూ లిటిల్ లిల్లీ హైస్కూల్‌లో తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ టేక్వాండో మార్షల్ ఆర్ట్ బెల్ట్ గ్రేడియేషన్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, బెల్టులు ఆయన అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మంజుల ప్రకాష్ బర్మా, చీఫ్ ఎగ్జామినర్ ఏ.కిషోర్ కుమార్, జోగిని రాజు, ఎశ్వంత్, డి.శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి, కోచ్‌లు రవీంద్ర కుమార్, శివరాజ్, నవాజ్, సంతోష్, పాపయ్య, సోనీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఐఆర్ పేరుతో వచ్చి బంగారం ఎత్తుకెళ్లిన మోసగాళ్లు



యాదాద్రి/ బీబీనగర్ జూలై 12 ప్రజాకలం:భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియను అదునుగా చేసుకుని మోస గాళ్లు సరికొత్త మోసానికి తెరలేపారు. ఎస్ఐఆర్ వెరిఫికేషన్ పేరుతో ఓ ఇంటికి వచ్చిన గుర్తుతెలి యని వ్యక్తులు ఓ మహిళను నమ్మించి సుమారు 3 తులాల బంగారు పుస్తెలతాడును అపహరించిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో చోటు చేసుకుంది.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఐఆర్ వెరిఫికేషన్ కోసం ఫోటో తీయాల్సి ఉందని చెప్పి, ఇంటికి వచ్చిన ఇద్దరు వ్యక్తులు,భార్యాభర్తలను మాటల్లో దింపారు.అనంతరం మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడును చాకచక్యంగా తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. కొద్దిసేపటి తర్వాత మోసపోయిన విషయం గుర్తించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటనాస్థల పరిసరాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి...

ప్రభుత్వ అధికారులు వెరిఫికేషన్ పేరుతో వచ్చినప్పుడు వారి అధికారిక గుర్తింపు కార్డు తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. అపరిచితులను నమ్మి నగలు లేదా విలువైన వస్తువులు చూపించకూడదని అనుమానం వచ్చిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

## నిజాంపేట్ 2BHK డిగ్నిటీ గృహాల్లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి రూ.45 లక్షల నిధులు

### భూమి పూజలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి




ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి నిజాంపేట్ 2BHK డిగ్నిటీ గృహాల సముదాయంలో మల్టీపర్పస్ హాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 45 లక్షల నిధులను మంజూరు చేసింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి నిరంతర కృషి ఫలితంగా ఈ నిధులు మంజూరు కావడం పట్ల 2BHK హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా 2BHK హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మల్టీపర్పస్ హాల్ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కమిటీ సభ్యులు కొలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, కాలనీ అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... నిజాంపేట్ 2డీఎఖ లబ్ధిదారుల సౌకర్యార్థం మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి రూ. 45 లక్షల నిధులు మంజూరు కావడం ఎంతో సంతోషకరం. పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల, కాలనీల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఈ నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి కుత్బుల్లాపూర్ ప్రజల తరఫున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోలన్ రాజశేఖర్ రెడ్డి, 2BHK హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 50వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ & కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 290 డివిజన్ రామ్‌రెడ్డి నగర్ కాలనీ దగ్గర, నిర్వహించిన 50వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈసంద ర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... 290 డివిజన్ రామ్‌రెడ్డి నగర్ కాలనీ వాసులు ఈఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మణికంఠ, వెంకటేష్ (గున్ని), సింధేష్ చౌదరి, అయ్యప్ప నాయుడు, దిలీప్ సింగ్, రమేష్, వినయ్, సుధీర్, సాధు యాదవ్, నర్సింహారెడ్డి, శ్రీశైలంయాదవ్, శ్రీధర్ రెడ్డి, గజ, టిటికె.శ్రీను రామ్‌రెడ్డి నగర్ కాలనీ వాసులు, టీమ్ బికెఆర్ సభ్యులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 294వ డివిజన్ దుండిగల్ 2BHK హౌసింగ్ కాలనీలో



"బికెఆర్ (BKR) ఫౌండేషన్" ద్వారా స్పాన్సర్ చేసిన నూతన వాటర్ ప్లాంట్ను (ATM) ఆదివారం కాలనీ వాసుల సమక్షంలో రాష్ట్ర ప్రోటోకాల్ & సమన్వయ ఉపాధ్యక్షుడు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతోనే ఈ అడుగు వేశామన్నారు. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల అవసరాల కోసం మా బికెఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి గణేష్, సాధుయాదవ్, నర్సింహారెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీధర్ రెడ్డి, 2బిహెచ్‌కె దుండిగల్ కాలనీ వాసులు, టీమ్ బికెఆర్ సభ్యులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ మదన్ మోహన్ ఉద్యోగ విరమణ మహోత్సవం లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

ప్రజా కలం జూలై 12 (గద్వాల ప్రతినిధి)

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఈవెంట్ హాల్లో ఆదివారం రిటైర్డ్ తహసిల్దార్ మదన్మోహన్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న ఎంపీడీకే అరుణ ఈ సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...మదన మోహన్ నా వద్ద చాలా కాలం పని చేసారు. నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయాలని గద్వాల నియోజకవర్గం గురించి పూర్తిగా అవగాహన ఉన్న వారు కావాలని మధు మోహన్ ను నియమించుకోవడం జరిగింది. 13 ఏళ్ల పాటు పీఏ గా పని చేశారు.సీన్సియర్, కమిట్మెంట్ గా పని చేసేవారు.ప్రాజెక్టులు, రోడ్లు, స్కూల్ బిల్డింగ్ లు నిర్మాణం అంత తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి పని గద్వాలలో చేయడం జరిగింది. ఈ ప్రాంతానికి అవసరం ఉన్న అన్ని పనులు దాదాపుగా మంత్రి హోదాలో పూర్తి చేశాం. అందరిని సమన్వయం చేసి పోగ్రామ్స్ విజయవంతం చేయడంలో మధు ముఖ్య పాత్ర పోషించారు. మంత్రిగా పని చేసిన సమయంలో జిల్లాలో ప్రతి గ్రామానికి రోడ్లు వేయించడం జరిగింది. అప్పుడు మేము వేసిన రోడ్లే తప్ప కొత్త మళ్ళీ



వేయలేదు. ఉద్యోగ జీవితంలో చిన్న మచ్చ లేకుండా, ఎటువంటి ఆరోపణలు లేకుండా ఉద్యోగ విరమణ చేశారు. జోగులాంబ గద్వాల, వనపర్తి,రంగారెడ్డి జిల్లాల ప్రజలకు వారు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి ,బిజెపి సీనియర్ నాయకులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, బాబుల్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమరశంఖం..

## - రంగారెడ్డి కలెక్టరేట్ ధర్నాకు తడక నర్సింహా పిలుపు



జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (TWJF) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 13న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా కోరారు. ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ల జారీపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

మహేశ్వరం: జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)

జర్నలిస్టుల సుదీర్ఘకాల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ంఔజీఖీ) రాష్ట్ర కమిటీ సమరశంఖం పూరించింది. ఇందులో భాగంగా ప్రకటించిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు తడక నర్సింహా పిలుపునిచ్చారు. ఈనెల 13న ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించే నిరసన ధర్నాకు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై ఐక్యతను చాటాలని ఆయన కోరారు.

**రెండు విడతల ఆందోళనల యాక్షన్ ప్లాన్**

రాష్ట్ర కమిటీ వ్యూహం ప్రకారం ఈ ఆందోళనలు రెండు ప్రధాన దశల్లో జరగనున్నట్లు తడక నర్సింహా వెల్లడించారు. జూలై 13వ తేదీన అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద నిరసన ప్రదర్శనలు చేపట్టి, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. అదేవిధంగా జూలై 15వ తేదీన హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట రాష్ట్రవ్యాప్త భారీ మహాధర్నా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

**హెల్త్ కార్డుల పరిధి పెంచాలన్న డిమాండ్**

జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అనేక కీలక అంశాలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆశించిన స్థాయిలో స్పందించడం లేదని నర్సింహా విమర్శించారు. జర్నలిస్టుల హెల్త్ కార్డుల సేవలు నిమ్స్ ఆసుపత్రికి మాత్రమే పరిమితం చేయకుండా, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ నగదు రహిత వైద్యం అందేలా జీవో సవరించాలని కోరారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ నూతన హెల్త్ కార్డులు తక్షణమే మంజూరు చేయాలని స్పష్టం చేశారు.

**ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ల ఆలస్యంపై అసంతృప్తి**

జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ కాలయాపన చేయకుండా వెంటనే స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని నర్సింహా డిమాండ్ చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో జరుగుతున్న ఆలస్యం వల్ల జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక అవసరమైన బస్ పాస్‌ల సౌకర్యాన్ని పునరుద్ధరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త కార్డులు ఇవ్వాలన్నారు.

**పెన్షన్, విద్యా రాయితీలపై ఒత్తిడి**


సీనియర్ జర్నలిస్టుల జీవన భృతికి భద్రత కల్పిస్తూ నెలకు రూ.10 వేల చొప్పున పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లల చదువులకు 100 శాతం ఫీజు రాయితీ ఇస్తూ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం సాగుతున్న ఈ హక్కుల పోరాటంలో మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క జర్నలిస్టు భాగస్వామి కావాలని, సోమవారం ఉదయం రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తడక నర్సింహా విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచందర్ జన్మదిన వేడుకలు

మల్కాజిగిరి,జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)


ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎమ్మెస్ పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ పుట్టినరోజు వేడుకలు మల్కాజిగిరి మాదిగ సంక్షేమ సంఘం, ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చింతల బస్తీ మహనీయుల విగ్రహాల వద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు లక్ష్మణ్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, ఎస్సీ సంక్షేమ సంఘం నాయకులు సంధిగారి నర్సింగరావు మాదిగ లతోపాటు స్థానిక నాయకులు,వివిధ పార్టీల వారు పాల్గొని ముందుగా విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం రామచందర్ మాదిగ కు పూలమాలవేసి శాలువతో సన్మానించి కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తో కలిసి ఎన్నో ఉద్యమాలను చేసినా నాయకులు రామచందర్ మాదిగ అని వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రవీంద్ర భారతిలో మారుమోగిన భట్టుపల్లి యువ గాయని గళం

## 99 రోజుల సాంస్కృతిక ఉత్సవాల్లో జానపద గానంతో మెప్పించిన గడమల్ల మౌనిక

కొమురం భీం ఆసిఫాబాద్
జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)





కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి యువ కళాకారిణి రాష్ట్రస్థాయి వేదికపై తన ప్రతిభను చాటుకుని జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చింది. కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన యువ జానపద గాయని గడమల్ల మౌనిక, హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 99 రోజుల సాంస్కృతిక ఉత్సవాల్లో తన గాన ప్రతిభతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఎంపికైన కళాకారులు పాల్గొంటున్న ఈ ప్రతిష్ఠాత్మక సాంస్కృతిక వేడుకలో మౌనిక ఆలపించిన పాటమ్మతోటే ప్రాణం నాకు... చదువులమ్మరా" జానపద గీతం సభికులను కట్టిపడేసింది. పల్లె జీవన సౌందర్యం, తల్లి మమకారం, విద్య ప్రాధాన్యాన్ని ప్రతిబింబించే ఈ గీతాన్ని ఆమె హృద్యంగా ఆలపించడంతో సభా ప్రాంగణం పలుమార్లు కరతాళధ్వనులతో మారుమోగింది. ఆమె స్వర మాధుర్యం, స్పష్టమైన ఉచ్చారణ, భావ వ్యక్తీకరణ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ యువ కళాకారిణి రాష్ట్ర రాజధానిలోని ప్రతిష్ఠాత్మక సాంస్కృతిక వేదికపై జానపద గానాన్ని వినిపించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. గ్రామాల్లోనూ అపారమైన కళా ప్రతిభ దాగి ఉందనే విషయాన్ని మౌనిక మరోసారి నిరూపించిందని పలువురు కళాభిమానులు అభిప్రాయపడ్డారు.

తగిన అవకాశాలు కల్పిస్తే యువత రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించగలదనే సందేశాన్ని ఆమె ప్రదర్శన చాటిచెప్పిందన్నారు. కార్యక్రమం ముగిసిన అనంతరం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెద్దపల్లి విజయ్‌కుమార్ మౌనికకు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

జానపద కళలను పరిరక్షించడంలో యువత భాగస్వామ్యం కావడం అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ వేదికలపై ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. భట్టుపల్లి గ్రామానికి చెందిన యువ గాయని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల గ్రామస్తులు, కళాభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న కళాకారులను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలను ప్రభుత్వం మరింత విస్తరించాలని కోరారు. భట్టుపల్లి నుంచి రవీంద్ర భారతి వరకు సాగిన మౌనిక కళా ప్రస్థానం మరెందరో యువ కళాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు

## రూ. 140 కోట్లతో ముధోల్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం: ఎమ్మెల్యే

తానూర్,జులై 12(ప్రజా కలం): ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. తానూర్ మండలంలో పర్యటించిన ఆయన..



హామ్ పథకం కింద రూ. 140 కోట్లతో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. తానూర్ నుంచి మొగిలి వరకు, అలాగే ముధోల్ నుంచి జౌలా (కె) -వడ్గావ్ బోర్డర్ వరకు బీటీ రోడ్డు సంక్షన్ అయిందని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు, ఈ రోడ్ల నిర్మాణంతో ప్రజల రవాణా కష్టాలు తీరనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

# అబద్ధాల్లో రేవంత్ రెడ్డితో పోటీ పడలేం : హరీశ్ రావు

హైదరాబాద్, జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)

రైతుల పంట పొలాల్లో నీళ్లు పారించండి ముఖ్యమంత్రి అంటే మా రక్తాన్ని పారిస్తా అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. ఇది ఒక ముఖ్యమంత్రి మాట్లాడాల్సిన బాధ్యతేనా..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. నీళు కావాలని మేం అడిగితే రక్తం కావాలె అని రేవంత్ రెడ్డి అడుగుతున్నడు. సరే నీకు రక్తం కావాలంటే కూడా ఇస్తం.. మేమేం వెనుకా డేటోళ్లం కాదు.. నీకు నీళ్లివ్వడానికి అడ్డమైతే మేం రక్తం ఇవ్వడానికి కూడా మేం సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం రేవంత్ భాష శాడిస్ట్ మాట్లాడే భాషలా ఉన్నాయన్నారు. అబద్ధాల్లో రేవంత్ రెడ్డితో పోటీ పడలేం.. సీఎం మాటలు వింటే ఆయనలో ఒక సైకో కనిపిస్తున్నారు. పొలాల్లో నీళ్లు పారించమంటే బూతులు పారిస్తున్నారు. నిన్న బోధి పెవీలియ న్‌లో మాట్లాడిండు.. పేరేమో బోధి పెవీలియన్.. మాటలేమో హింసను ప్రేరేపించి హింసను తలపించే మాటలు నిన్న ముఖ్యమంత్రి మాట్లాడిండు. ఆ మధ్య హిట్లర్ తనకు ఆదర్శం అన్నాడు. అందుకే హిట్లర్ తరహాలు ఒక హంతక భాష మాట్లాడుతున్నడు. కానీ ఒకటి మాత్రం నిజం.. ఫైనల్‌గా పాపం పండిన్నాడు హిట్లర్‌కు ఏ గతి పట్టిందో రేవంత్ రెడ్డి నీకు



కూడా అదే గతి పడ్తదని హెచ్చరించారు. ఇలాంటి భాష ఎవడు మాట్లాడుతడు.. ఫ్రస్టేషన్ ఉన్నవాడు. విషయం లేనటువంటి వాడు.. సమాధానం చెప్పలేనట్వంటి వాడు.. సమాధానం ఉంటే, విషయముంటే, పరిజ్ఞానం ఉంటే సత్తా ఉంటే విషయం మీద మాట్లాడుతడు.. నువ్వు జారుడు బండ మీద జారిపోతున్నవ్. నీకు ఓటమి తప్పదు అని ఫ్రస్టేషన్‌లో ఊగిపోతున్నవ్. బూతు భాష మాట్లాడుతున్నవ్. నిజంగా విషయముంటే ఒప్పిస్తవ్.. మెప్పిస్తవ్. విషయం లేదు కనుకనే బూతులను అందుకుంటున్నవ్ అని రాష్ట్ర ప్రజలందరూ కూడా అర్థం చేసుకుంటున్నారు. సీఎం మాటలు విన్న తర్వాత షాబాద్‌లో ముగ్గురు పసిపిల్లలను, ముగ్గురు పెద్దవాళ్లను ఆరుగురిని గొంతు కోసి కిరాతకంగా హత్య చేసిన ఆ రాజ్ కుమార్‌కు రేవంత్ రెడ్డికి మధ్య పెద్ద తేడా కనిపించడం లేదన్నారు హరీశ్ రావు.

## అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తా

### -10 సంవత్సరాల పాలనలో పేదలకు ఇండ్ల మంజూరు కాలేదు..

### -ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

తానూర్,జులై 12(ప్రజా కలం): గత పది సంవత్సరాల పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా ముధోల్ నియోజకవర్గంలో పేదలకు ఇల్లు మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు,ఆదివారం తానూర్ మండలంలోని మసల్గా తండా లో ఇద్దరు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.. దశలవారీగా ఇందిరమ్మ ఇల్లాలు మంజూరు చేయించి, పేదోడి స్వంత ఇంటి కల నెరవేరేలా తన వంతుగా పాటుపడతానని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు అవుతున్నాయన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని, అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేయిస్తానని చెప్పారు, అదేవిధంగా మారుమూల మండలమైన తానూర్ మండల కేంద్రంలో గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హామ్ పథకంలో 140 కోట్లతో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అదేవిధంగా తానూర్ నుండి తండా వరకు రోడ్లు వేయించడం జరుగుతుందన్నారు, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు,ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు మండల సర్పంచులు, నాయకులు, తండావాసులు, ఘనంగా స్వాగతించి, శాలువాతో సత్కరించారు, కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, చిన్నారెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రక్షణ సేన గుర్తింపు కోసం ఈసీకి లేఖ

## -అభ్యంతరాల కాపీలు ఇస్తేనే విచారణకు హాజరవుతామన్న కవిత

హైదరాబాద్, జూలై 12 (ప్రజా కలం ప్రతినిధి)



తెలంగాణ రక్షణ సేన పార్టీకి తక్షణమే గుర్తింపు ఇవ్వాలని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.దిల్లీ హైకోర్టు ఈ నెల 7న ఇచ్చిన ఉత్తర్వుల మేరకు,ఆమె ఈసీకి సమాధానం ఇచ్చారు.పార్టీ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ ఆదివారం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్లకు లేఖ ద్వార సమాధానం తెలిపినట్లు ఆమె వెల్లడించారు. తమ పార్టీ రిజిస్ట్రేషన్‌ను వ్యతిరేకిస్తూ వెయ్యి అభ్యంతరాలు వచ్చినట్లు చెప్తున్న కాపీలను తమకు అందజేయాలని, ఆ తర్వాతే వ్యక్తిగత విచారణకు పిలవాలని ఈసీని కోరారు.

తమ పార్టీ పేరును ఖరారు చేస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 28నే కేంద్ర ఎన్నికల సంఘం లేఖ ద్వారా సమాచారం ఇచ్చిందని కవిత పేర్కొన్నారు. ఈసీ ఆమోదంతోనే రాష్ట్రవ్యాప్తంగా 105 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించి, సంస్థాగత నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నామని తెలిపారు.అయితే జూన్ 23న ఈసీ మరో లేఖ రాస్తూ..ఈ పేరుపై సుమారు వెయ్యి అభ్యంతరాలు వచ్చాయని పేర్కొందని, కానీ అందులో ఒక్క కాపీని కూడా తమకు పంపలేదని లేఖలో పేర్కొన్నారు.మరోవైపు అభ్యంతరాలు ఎవరు వ్యక్తం చేశారు, వాటిలోని లీగల్ మెరిట్ ఏంటనేది తమకు తెలియకుండా సమాధానం ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. మూడున్నర కోట్ల జనాభా ఉన్న తెలంగాణలో కేవలం వెయ్యి అభ్యంతరాల సంఖ్యను చూపిస్తూ రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం సరికాదన్నారు.ఎన్నికల సంఘం ఆమోదించిన అనేక పార్టీల పేర్లు ఒకేలా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా కవిత గుర్తుచేశారు. ఒక్క తెలంగాణలోనే తెలంగాణ రాజ్య సమితి, తెలంగాణ రక్షణ సమితి పేర్లతో రెండు పార్టీలు ఉన్నప్పుడు, తెలంగాణ రక్షణ సేనపై ఎందుకు అభ్యంతరం చెబుతున్నారని నిలదీశారు. దేశంలో ఆమ్ ఆద్మీ, అఖండ్ భారత్, మక్కల్, ప్రజా సేవ, జన్ అధికార్ వంటి ఒకే రకమైన సిద్ధాంత, భౌగోళిక పదాలతో వందలాది పార్టీలు రిజిస్టర్ అయ్యాయని, వాటికి సంబంధించిన జాబితాను కూడా ఈసీకి జతచేశామన్నారు. తెలంగాణ రక్షణ సేన అనే పేరును తాము పూర్తి సదుద్దేశం తో, స్వతంత్రంగా ఆలోచించి పెట్టిందే తప్ప మరే ఇతర పార్టీని పోలి లేదని స్పష్టం చేశారు. కేవలం సంక్షిప్త రూపాల ఆధారంగా వచ్చిన అభ్యంతరాలన్నింటినీ తిరస్కరించి, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 29 ఎ కింద తమ పార్టీ గుర్తింపును ఆమోదించాలని కవిత విజ్ఞప్తి చేశారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com